17 వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 23 నవంబర్ 2023
పేజీలు : 16

# నేడు మహేశ్వరంకు కేసీఆర్



## సభా ఏర్పాట్లను పరిశీలించిన సబితారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) : అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారం వేళ గురువారం నాడు మహేశ్వరం నియోజక వర్గంలో నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద యాత్రకు విచ్చేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మిగతా 2లో



ఆశీర్వాదా సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్.

## కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల పాలనలో

# ప్రజలకు కనీసం త్రాగునీరు కూడా ఇవ్వలేదు...

- కాంగ్రెస్ పార్టీ చెప్పే బూటకపు దగాకోరు మాటలు నమ్మవద్దు
- ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టబోతున్నాం
- పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ పాలననో ఎంతో అభివృద్ధి సాధించాము
- రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



తాండూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 22): యబ్భై ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలననో ప్రజలకు కనీసం మంచి నీరు కూడా అందించలేకపోయారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. ధగా కోరు,బూటకపు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఆగంఆగం కావద్దని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా బుధవారం నాడు వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని విలియమూన్ స్కూల్ మైదానంలో ప్రజా ఆశీర్వాదా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ...... కాంగ్రెస్ హయాంలో ప్రజలకు మంచినీరు కూడా అందించలేని దుస్థితి ఉండేదని, పదేళ్ల బీఆర్ఎస్ పాలననో ప్రతి గ్రామానికి,తాండలకు మిషన్ భగీరథ నీరు పుష్కలంగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మిగతా 3లో

## మంత్రి మల్లారెడ్డి

# మళ్లీ గెలిచేనా...?

- పైన గాంభీర్యంలోన ఓటమి భయం
- క్రమంగా కారు దిగుతున్న స్థానిక నేతలు
- నిరాశలో మేడ్చల్ బి.ఆర్.ఎస్. క్యాడర్



మంత్రి మల్లారెడ్డి..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22): పైన పటారం... లోన లోటారం అనే నానుడి ప్రస్తుతం మంత్రి మల్లారెడ్డికి సరిగ్గా సరిపోతుందేమో..! మాటల్లో మేకపోతు గాంభీర్యం.. చేతల్లో అందరిపైనా అపనమ్మకం అన్న చందంగా మారింది. మిగతా 3లో

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు...

# 15,212 మంది సిబ్బంది

- ఏ అవాంతరానికి ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు
- విలేకరుల సమావేశంలో కలెక్టర్ భారతి హొలికెరీ వెల్లడి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) :

ఈ నెల 30న జరుగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అందుకు అవసరమైన అధికారఘనాన్ని సంసిద్ధం చేశామని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టామన్న కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మిగతా 2లో

## ఇబ్రహీంపట్నంలో

# కారు జోరు

- బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం
- భూ సమస్యలను పరిష్కరిస్తా
- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి



యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 22): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో కారు పార్టీ జోరు మీద ఉంది ఎన్నికల ప్రచారంలో గులాబీ పార్టీ దూసుకుపోతుంది అభివృద్ధి పథకాలే బిఆర్ఎస్ పార్టీ గెలువు ఖాయమంటున్నారు.. మిగతా 2లో

# అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు... 15,212 మంది సిబ్బంది

***మొదటిపేజీ తరువాయి...*** జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలైన 48–ఇబ్రహీంపట్నం, 49–ఎల్బీనగర్, 50–మహేశ్వరం, 51–రాజేందర్ నగర్ 52–శేరిలింగంపల్లి, 53–చేవెళ్ల, 83–కల్వకుర్తి, 84–షాద్ నగర్ సెగ్మెంట్ల పరిధిలో 1419 ప్రాంతాల్లో 3453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నవంబర్ 11 నాటికి రూపొందించబడిన ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 35 లక్షల 23 వేల 219 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ఓటర్లలో 80 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లు 43 వేల 775 మంది ఉండగా, 40 శాతం పైబడి వైకల్యం కలిగిన దివ్యంగులు 45 వేల 102 మంది ఉన్నారని తెలిపారు. వీరు ఇంటి నుండే ఓటు వేసేందుకు వీలుగా ఫారం–12 (డి) పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇళ్లకు పోలింగ్ అధికారుల బృందాలు వెళ్లి పూర్తి పారదర్శకంగా వీడియో చిత్రీకరణ నడుమ వారి ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నాయని, సీక్రెట్ ఓటింగ్ కోసం ఓటింగ్ కంపార్ట్ మెంట్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే 13 శాఖల ఉద్యోగులకు సైతం పోస్టల్ బ్యాలెట్ వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు నిర్దేశించిన తేదీలలో ఆర్.ఓ కార్యాలయాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఈ నెల 20వ తేదీ నుండి ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హోమ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21 వరకు 1792 మంది ఓటు హక్కు హోమ్ ఓటింగ్ ద్వారా వినియోగించుకున్నారని అన్నారు. ప్రధానంగా పోలీస్ సిబ్బంది 1520 మంది ఓటు హక్కు పోస్టల్ బాలెట్ ద్వారా వినియోగించుకున్నారని అన్నారు.

పోస్టల్ బ్యాలెట్ మంజూరైతే... బూత్‌లో నో ఛాన్స్

జిల్లాలో పోలింగ్ ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ కల్పించబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా ఇప్పటికే మొదటి ర్యాండమైజెషన్ ద్వారా ఆయా నియోజకవర్గ కేంద్రాలకు ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)లను తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల సంఖ్య కంటే 25 శాతం అదనంగా (రిజర్వు) బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరిగిందని వివరించారు. జిల్లాలో అన్ని సెగ్మెంట్లను కలుపుకుని 280 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారని అన్నారు. 31 మందిని తిరస్కరించడం జరిగిందని, 40 మంది ఉపసంహరణ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు 209 మంది బరిలో ఉన్నారని , వారికి గుర్తులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ.వీ.ఎంల రెండవ విడత ర్యాండమైజెషన్ చేపట్టి కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా పూర్తి చేయడం



జరిగిందని అన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం రెవెన్యూ డివిజన్ల వారీగా ఇప్పటికే పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పి.ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించామని తెలిపారు. మైక్రోఅబ్జర్వర్లు 283 మంది, పీ.ఓలు 3803 మంది, ఏ.పీ.ఓలు 3803, ఓ.పీ.ఓలు 7606 లు కలుపుకుని మొత్తం 15,212 మందిని పోలింగ్ విధుల కోసం ర్యాండమైజెషన్ ద్వారా బాధ్యతలు కేటాయించామని తెలిపారు. ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు, ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షించేందుకు వీలుగా 270 సెక్టార్లను ఏర్పాటు చేస్తూ ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను నియమించామని, అనునిత్యం 24 గంటలపాటు ఈ బృందాలు నిఘా ఉంచుతాయని అన్నారు. నిఘా బృందాల పనితీరును కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించేందుకు వీలుగా అత్యాధునిక సాంకేతికతో కూడిన పీ.టీ.జెడ్ కెమెరాలను నిఘా బృందాల వాహనాలకు అమర్చడం జరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఎనిమిది అంతర్ జిల్లా చెక్ పోస్టుల వద్ద కూడా సి.సి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.

పట్టుబడ్డ సొమ్ముల్లో రంగారెడ్డి టాప్

తనిఖీల సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు నగదు, మద్యం, బంగారం కలుపుకొని 148 కోట్ల 98 లక్షల 98 వేల 473 రూపాయలను సీజ్ చేయడం జరిగిందని, మిగతా జిల్లాలతో పోలిస్తే రంగారెడ్డి అగ్రస్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను నియమిస్తామని అన్నారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాల కోసం సువిధ యాప్ ద్వారా దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేస్తున్నామని అన్నారు. సీ.విజిల్ యాప్ ద్వారా 403 ఫిర్యాదులు అందాయని, మొత్తం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. 1950 టోల్ ఫ్రీ, కంట్రోల్ రూంలకు వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతోందన్నారు.

# నేడు మహేశ్వరంకు కేసీఆర్

***మొదటిపేజీ తరువాయి...*** ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలి రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజక వర్గానికి ఇప్పటికే వైద్య కళాశాల, గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, 13 బస్తీ దవాఖానాలు, 8 అర్బన్ హెల్త్ సెంటర్లు, 10 గురుకుల విద్యాలయాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లకు 833 కోట్ల ప్రత్యేక నిధి, 40 కోట్లతో చెరువుల సుందరీ కరణ, 750 కోట్లతో రోడ్ల విస్తరణ, ఆధునీకరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 160 కోట్లు ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఈ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. కారు గుర్తుకే తమ ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మరింత అద్భుతమైన ప్రగతి సాధించుకోవచ్చని మంత్రి అన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు సుల్తాన్ పూర్ లో జరిగే బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని, నియోజకవర్గ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి: ?

▶▶ రాజేంద్రనగర్‌లో బీజేపీ గెలుపు ఖాయం

▶▶ భారాస చేసిందేమీ లేదు అసెంబ్లీ కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 22):రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డిఅన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ పగటి కలలు కంటున్నాడని, తెలంగాణను పూర్తిగా అభివృద్ధి చేసిన తర్వాత దేశాన్ని ఉద్ధరించాలన్నారు. తండ్రి, కొడుకులు కేంద్ర ప్రభుత్వంపై,బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తూ.. విషం కక్కుతున్నరాన్ని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ కుటుంబం పాలనకు చరమగీతం పడుతారన్నారు. రాజేంద్రనగర్ లో బీజేపీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. రాజేంద్రనగర్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఓడించి కమలం పువ్వు గెలుస్తుందన్నారు. రాజకీయ మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. బిజెపి ఏకైక లక్ష్యం ప్రజల కష్టాలు తీర్చటం, నియోజకవర్గాన్ని అభివద్ధి చేయడమేనన్నారు. రాజేంద్రనగర్ లో దౌర్జన్యాలు పోవాలంటే భాజపా విజయం సాధించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ,అన్ని వర్గాల అభ్యున్నతికి భాజపా కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్? పదేండ్లుగా అధికారంలో ఉండి రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఎందులో అభివృద్ధి చేయలేదో శ్వేత పత్రం విడుదల చేసి ఓట్లడగాలని డిమాండ్? చేశారు. పదేండ్లుగా ఊర్లకు రాని టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఓటేద్దామా, ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్న తోకల శ్రీనివాస్ రెడ్డి కి? ఓటేద్దామా ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు.



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పరిశీలనకు వచ్చిన అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీని శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో శాలువా కప్పి సాద రంగా స్వాగతం పలుకుతున్న ప్రదేశ్ కాంగ్రెస్ యూత్ మీడియా విభాగం కో–ఆర్డినేటర్ కప్పాటి శివరామకృష్ణా రెడ్డి.

– మేజర్ న్యూస్, రంగారెడ్డి.

# ఇబ్రహీంపట్నంలో కారు జోరు



***మొదటిపేజీ తరువాయి...***

మంచాల మండలంలోని వెంకటేశ్వర తండ. దాత్ పల్లి చీదేడు .రంగావూర్. ఎల్లమ్మ తండా గ్రామాలలో రోడ్ షోలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర ప్రజల సేవకుడని అత్యధిక పింఛన్లు ఇచ్చి వృాఎద్ధులను ఆదుకుంటున్నారని అన్నారు. రైతుబంధు రైతు బీమా తోటి కెసిఆర్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. దళిత బంధు తోటి దళిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నారని సభలో తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలు ఈ రాష్ట్రంలో ఎన్నో పెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే. కానీ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏమి అభివృాఎద్ధి చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాలు విసిరారు. ఈ దేశంలో ఎక్కువసార్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడి జైలకు పోయిన చరిత్ర అని గుర్తు చేశారు. కానీ కెసిఆర్ ప్రభుత్వం ఎమ్మెల్యేలంతా .కార్యకర్తలు నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రజల సేవకుడిగా ఆశీర్వదిస్తున్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిగే సమయానికి కొంతమంది నాయకులు పోటీ చేసి ఓడిపోయిన తర్వాత ఇంటికి పోవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మితే ఆగమాగం అయ్యేది ప్రజలే. మంచాల మండలంలో డబల్ రోడ్లు వేశామన్నారు. రైతుల భూములకు ధరలు బాగా పెరిగిందన్నారు. భూములను అమ్ముకోవద్దని రైతులకు తెలియజేశారు. రాబోయే భవిష్యత్తులో మంచాల మండలంలో విపరీతంగా భూములకు ధరలు పెరుగుతాయి అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదిగి ధనవంతుడిగా కావాలన్నదే కేసీఆర్ లక్షమన్నారు. భూ సమస్యలను పరిష్కరించేటట్లు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. మంచాలలో ఎమ్మెల్యే కిషన్ రెడ్డి వైపే ప్రజలు ఉన్నారని ఆయనకు మంచాల కార్యకర్తలు ప్రజలు భరోసా ఇచ్చారు. భారీ మెజార్టీతో కిషన్ రెడ్డి గెలిపిస్తామని ప్రజలు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్. ప్రధాన కార్యదర్శి బహదూర్. ఉప సర్పంచ్ బద్రి. పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సిపిఎం నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరికలురంగావూర్ గ్రామం నుండి సిపిఎం పార్టీ మాజీ సర్పంచ్ కుక్కుడాల జంగారెడ్డి కుమారులు మైపాల్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాధవ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. వారికి బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల పాలనలో ప్రజలకు కనీసం త్రాగునీరు కూడా ఇవ్వలేదు

### ★ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వెల్లడి

రాష్ట్రంలో 3500 గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ పార్టీ నే అని,ఎన్నో కష్టాలు పడి తెలంగాణ రాష్ట్రన్ని సాదించుకొని అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నామని ఆయన తెలిపారు. ధగా కోరు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తు ధరణి ని తీసివేస్తాం అని,ఇంకా ఏదేదో చెప్తున్నారని సీఎం చంద్రశేఖర్ రావు మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అంటే పైరవికారులు, దళారులు అని అన్నారు.ఎన్నికలు వస్తే ఆగం-ఆగం అవుతారని,ప్రతిఒక్కరు మంచి ఆలోచించి అభ్యర్థి గురించి,నియోజికవర్గం అభివృద్ధి గురించి పార్టీ చరిత్ర,దృకృధం గురించి ఆలోచించి ఓటు వేయాలని, ఓటు వజ్రాయుధం లాంటిదని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర ప్రజలకోసం అని ఆయన మరోసారి గుర్తుచేశారు. మూడోసారి అధికారం లోకి రాగానే మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అభివృద్ధిని సాధించడంలో దిట్ట అని ,నియోజకవర్గం అభివృద్ధి కోసమే తాపత్రేయ పడుతుంటాడాని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నేతలు ఎన్ని కుట్రలు చేసిన ఆ కుట్రలను భగ్నం చేసి హీరో గా నిలిచాడని కేసీఆర్ మెచ్చుకున్నారు.మంత్రి పట్నం మహేందర్ రెడ్డి కూడా రోహిత్ రెడ్డి గెలుపుకోసం ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కోరిన విధంగా తాండూరు ప్రాంతానికి అధిక నిధులు ఇస్తానని వెల్లడించారు.యువకుడైన రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించుకొని అభివృద్ధిని సాధించుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఘనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని,దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించుకుందామని మంత్రి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. తాండూరు అభివృద్ధి కోసం అడిగిన వెంటనే ప్రత్యేకంగా నూట ముప్పై నాలుగు కోట్ల రూపాయల నిధులు ఇచ్చారని,ఆ నిధులతో తాండూరు టౌన్ తోపాటు ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గుర్తుచేశారు. తనను అడ్డుకోడానికి తాండూరులో రాజకీయ కుట్ర జరుగుతుందని, ఆ కుట్రలను భగ్నం చేయాలని ఎమ్మెల్యే కోరారు.పరాయి వ్యక్తుల మాటలు విని మోసపోవద్దని ఆయన వెల్లడించారు. తాండూరుకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ముఖ్యమంత్రి ని కోరారు.ఇందులో కోట్ పల్లి,శివసాగర్,జుంటుపల్లి ప్రాజెక్ట్ లకు నిధులు మంజూరు చేయాలని,కంది బోర్డును లేక అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.పాలిటెక్నిక్ కాలేజ్, పీజీ కాలేజీ ని మంజూరు చేయాలని,తట్టేపల్లి ప్రాంతాన్ని మండల కేంద్రం చేయాలని,ఉల్లి రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, నాపరథి ఘనులకు సంబంధించి విద్యుత్ వినియోగంలో రాయితీ ఇవ్వాలని అలాగే రాయల్టీ ని తగ్గించాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కోరారు.మరోసారి తనను అత్యధిక మెజారిటీ తో గెలిపించి అభివృద్ధిని సాధించుకోవాలని రోహిత్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు:మధుసూదన్ చారి,పర్యాద కృష్ణమూర్తి,శ్రీశైల్ రెడ్డి,కరణం పురుషోత్తం రావు,విజయ్ కుమార్,జిల్లా లైబ్రరీ ఛైర్మెన్ రాజు గౌడ్,తాండూరు మున్సిపల్ ఛైర్ పర్సన్,వైస్-ఛైర్ పర్సన్:స్వప్న,దీప నర్సింహులు,మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ వీణ శ్రీనివాస్ చారి, నేతలు:నర్సిం హులు, శ్రీనివాస్ చారి,విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, రామలింగ రెడ్డి,బాలేశ్వర్ గుప్తా, వాసుపవర్,నర్సిరెడ్డి,వెంకట్ రాంరెడ్డి,శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజప్ప,పలువురు కౌన్సిలర్లు,ఎంపీపీలు,సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 22): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో బుధవారం జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వెళ్లారు. మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ యువ నాయకుడు టి.సాయిలు ఆధ్వర్యంలో వాహనాల్లో బయలుదేరి వెళ్లారు.



# ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగే విధంగా విస్తృత ఏర్పాట్లు

### ★ జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): వీ.సీ ద్వారా ఏర్పాట్లను సమీక్షించిన ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ జిల్లాలో శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా జిల్లాల వారీగా కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటింగ్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను సైతం ఇప్పటికే జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో సగటున 82 శాతం పంపిణీ పూర్తి చేశామని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని, 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులు 830 మంది హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మరో రెండు రోజులలో ప్రత్యేక పోలింగ్ బృందాల ద్వారా మిగిలిన వారందరికీ హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటు సేకరణ జరిపేలా గట్టి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇప్పటికే రెండు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కల్పించావన్నారు. శిక్షణ కేంద్రాల వద్దే ఫెసిలిటేషన్ సెంటర్ లను నెలకొల్పి పోలింగ్ విధుల్లో నియమించబడిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులు సహా ఇతర ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను ఈ.సీ దృష్టికి తెచ్చేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన సీ.విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఆ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గడువులోపు అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం రిసీవింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నెలకొల్పి పక్కాగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులందరూ అంకితభావంతో పని చేయాలని ఈ సందర్భంగా ఈ.సీ.ఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎం సి సి నోడల్ అధికారి కృష్ణన్, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి శంకరాచారి, జిల్లా ఆడిట్ అధికారి వీరభద్ర రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి చక్రపాణి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి మల్లారెడ్డి మళ్ళీ గెలిచేనా?

మొదటిపేజీ తరువాయి...

పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ సొంత ఇలాఖా.. అదీ సొంత పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆయనకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నట్టు తెలుస్తోంది. మొదట్నుంచీ ఏకపక్ష నిర్ణయాలు.. ఒంటెద్దు పోకడలతో వ్యవహరించిన ఆయన.. ఇప్పుడు ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియక అయోమయంలో పడిపోయారు. ఇప్పటికే పార్టీ నుంచి అనేక మంది వీడటం.. ఉన్నవాళ్లూ అసంతృప్తితో అంటీముట్టనట్లు వ్యవహరించడం.. వెరసి క్యాడర్ లో నిరాశ నిస్పృహలకు దారితీస్తోంది.

**ఏకపక్ష నిర్ణయాలు.... నియంతృత్వ పోకడలే కారణమా?**

చామకూర మల్లారెడ్డి కష్టపడ్డ, పాలమ్మిన, పూలమ్మిన అంటూ ఎక్కడికి వెళ్లినా ఇదే రొటీన్ డైలాగ్ చెప్తుంటారు. పైకి నవ్వుతూ కనిపించే మల్లారెడ్డి లోపల మాత్రం నియంతృత్వ విధానాలతో ఉంటాడని కార్యకర్తలు అంటున్నారు. రాజకీయాలపై ఏ మాత్రం అవగాహన లేని మల్లారెడ్డి టీడీపీ ద్వారా రాజకీయ ప్రవేశం చేసి గులాబీ గూటికి చేరుకుని అనంతరం తన ధనబలంతో సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని మేడ్చల్ ఎమ్మెల్యే సీటు సాధించి కేసీఆర్ క్యాబినెట్ లో మంత్రి అయ్యాడు. అక్కడ నుండి నేటి వరకు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలంటే లెక్కలేని తనంతో వ్యవహరిస్తారానే అపవాదు మల్లారెడ్డిపై ఉంది. పార్టీలో ఏది చేయాలన్న పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఎప్పుడూ చర్చించకుండానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారని నియంతృత్వ విధానాలు అమలు చేస్తాడని నాయకులు వాపోతున్నారు. పై విధానాల కారణంగానే 2020 స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మేడ్చల్ నియోజకవర్గంలో విమర్శలు వచ్చాయాంటే గమనించాలి.

**ఓటమి భయంతో నైరాశ్యంలో క్యాడర్:**

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో బలమైన శక్తిగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ మల్లారెడ్డి ఒంటేత్తు పోకడల కారణంగా పార్టీ నుండి రోజు రోజుకు క్యాడర్ హస్తం గూటికి చేరుతుంది. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ కు చెందిన ఐదుగురు కార్పొరేటర్లు, ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్లు, జవహర్ నగర్ కార్పొరేటర్లు, నియోజకవర్గానికి చెందిన సర్పంచ్లు, ఎంపీటీసీలు, రైతు బంధు ఛైర్మన్లు, సహకార బ్యాంకు ఛైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కుల సంఘాల నాయకులు ఇలా చెప్పుకుంటుపోతే బీఆర్ఎస్ పై కోపంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కొద్దో గొప్పో స్థాయి కలిగిన నేతలు, కార్యకర్తలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే ఊపుతో కాంగ్రెస్ లో చేరిపోయారు.

**స్వంత పార్టీ నేతలపై సన్నగిల్లిన నమ్మకం:**

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో మల్లారెడ్డి ఎంటర్ అయ్యాక ఇక్కడ పార్టీ సభలు, సమావేశాలన్ని ప్రైవేట్ ఇవెంట్లాలా మారాయి. ఎక్కడ సమావేశం జరిగిన పార్టీ కోసం కష్టపడిన క్యాడర్ కంటే మల్లారెడ్డి కుటుంబ సభ్యుల జోక్యం తప్పనిసరిగా ఉండాల్సిందే. దీంతో సంవత్సరాల తరబడి రాజకీయ అనుభవం ఉన్న వాళ్ళు కూడా మల్లారెడ్డి కుటుంబ సభ్యుల ముందు చేతులు కట్టుకుని కూర్చునే పరిస్థితి వచ్చిందని కుమిలిపోతున్నారు. అదే విధంగా మల్లారెడ్డికి ఎన్నికలలో డబ్బుల పంపిణీ నుండి మొదలు ప్రలోభాల వరకు స్వంత పార్టీ నాయకులపై నమ్మకం లేకనే తన విద్యా సంస్థలు సిబ్బందిని రంగంలోకి దింపుతాడు. దీంతో చాలా మంది నాయకులు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**రోజు రోజుకు కారు దిగుతున్న గులాబీ నేతలు:**

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వదులుతున్నారు. ఇంకా ఏడు రోజులు సమయం ఉన్న నేపథ్యంలో రాజకీయం ఇంకా రసవత్తరంగా మారే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే మేడ్చల్ బీఆర్ఎస్ కు చెందిన ఇంకా కొందరు ముఖ్య నాయకులు కారు దిగేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ లో ఉన్న కీలక నేతలను ఎలాగైనా హస్తం పార్టీలోకి తీసుకువచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలే చేస్తున్నారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీలో మరో కీలక నేతగా ఉన్న నక్క ప్రభాకర్ గౌడ్ కూడా బీఆర్ఎస్ లో ఉన్న అసంతృప్త నేతలను ఎలాగైనా కారు దిగించే పనిలో నిమగ్నమయ్యారు.

**చేరికలతో జోష్ లో హస్తం- నైరాశ్యంలో గులాబీ పార్టీ:**

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ గెలుపును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను గెలిపించే బాధ్యతను మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతుల్లో పెట్టాడు. అంతే కాకుండా రేవంత్ దగ్గరి బంధువులు, ముఖ్య అనుచరులను సైతం అలర్ట్ చేసి వచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవద్దని సలహాలు సూచనలు ఇస్తూ ముందుకు నడిపిస్తున్నారు. ఆ ప్రణాళికలలో భాగంగానే అధికార పార్టీ నుండి ఈ చేరికలు పెరిగాయనే సంకేతాలు వస్తున్నాయి. హస్తం పార్టీ చేరికలతో జోష్‌లో ఉంటే కారు పార్టీ క్యాడర్‌లో మాత్రం ఏం జరుగుతుం దోననే నిరాశ రోజు రోజుకు పెరిగిపోతుంది.

# అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు

▶▶ ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ మోసం చేసింది ▶▶ బీఆర్ఎస్ ఎస్సీలకు వెన్నుపోటు పొడిచింది ▶▶ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్పీఎస్ మద్దతు ▶▶ దళిత సంఘాలు పూర్తి సహకారం అందించాలితోకల శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నరసింహ మాదిగ , మద్దిలేటి మాదిగ



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 21):మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గత 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటాన్ని గుర్తించి ప్రధాని మోడీ స్పష్టమైన హామీ ఇచ్చారని దీంతో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతుతో పనిచేయటం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని ప్రగతి కాలనీలో గల తోకల శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వనం నరసింహ మాదిగ, మద్దిలేటి మాదిగ, శంకర్ రావు మాదిగ, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంఆర్పీఎస్ అధ్యక్షులు అరుణ్ మాదిగలు, బిజెపి రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్, నియోజకవర్గం బిజెపి పార్టీ పరిశీలకులు,బెంగళూరు పట్టణంలోని జయానగర్ ఎమ్మెల్యే రామ్ మూర్తి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్,కార్యదర్శి ఎం. కొమురయ్యతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ అంశం కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం పై కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీలు హామీలు ఇచ్చి విస్మరించాయని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ మాదిగ ఉప కులాలకు ఎస్సీ వర్గీకరణ తో మేలు జరుగుతుందని గుర్తించి ఎమ్మార్పీఎస్ నిర్వహించిన విశ్వరూప సభకు హాజరై న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని అయన సందర్భంగా గుర్తు చేశారు. మాదిగ సామాజిక వర్గం స్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ వల్ల ఉప కులాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వనం నరసింహ మాదిగ, మద్దిలేటి మాదిగ, శంకర్రావు మాదిగలు అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి విస్మరించాయని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చేపడతామని తమకు ద్రోహం చేసిన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఓడించి చెబుదామని నాయకులు శపథం చేశారు. 1999లో కేంద్రంలోని ఆనాటి వాజ్ పాయ్ ప్రభుత్వం అమలు కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన హామీ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాష్ట్రంలో బిజెపి అభ్యర్థుల గెలుపుకు ఎమ్మార్పీఎస్ సహకరించాలని నిర్ణయించారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం అంకితభావంతో బిజెపి కంటే కూడా ఎమ్మార్పీఎస్ ఎంతో బాధ్యతతో మాదిగల ఓట్లు బిజెపికి వేసే విధంగా పనిచేస్తామన్నారు. గ్రామ పట్టణ గ్రేటర్ ఇళ్లలో గల రాజేంద్రనగర్ నియోజకవర్గం మాదిగ 76 వేల ఓట్లర్లను కలుసుకొని బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థిస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జోగి రవి, తలారి అశోక్, నర్సింగ్ రావు, అడికే మహేందర్, రమేష్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు గుంటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం

అధికార దర్పంతో ఉన్న బీఆర్ఎస్కు, అధికార దాహంతో ఉన్న కాంగ్రెస్కు ప్రజలే బుద్ధి చెప్పాలి:బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్







అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్(నవంబర్ 22) :అధికార దర్పంతో ఉన్న బీఆర్ఎస్ కు, అధికార దాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీలకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ అన్నారు. నియోజకవర్గం పరిధియాచారం మండలంలోని పలుగ్రామాల్లో బుధవారంఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థినోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంనిర్వహించారు. గ్రామాల్లో ప్రచార యాత్రకుప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా మద్దతుపలికారు. అభ్యర్థి దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో పార్టీలకు మనం అవకాశం ఇచ్చామని, మనదేశాన్ని విశ్వగురువుగా నిలిపిన నరేంద్ర మోదీనిబలపరిచేందుకు బీజేపీకి ఓటు వేయాలనికోరారు. దేశంలో సమూల మార్పు కావాలంటేబిజెపినే గెలిపించుకోవాలన్నారు. తనకు ఓటువేస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధికి మోడల్ గాతీర్చిదిద్దుతామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు నిధులు రాక సర్పంచ్ లు పుస్తెలు తాకట్టు పెట్టి గ్రామాల్లో అభివృద్ధి చేశారన్నారు. కేసీఆర్ పాలన రాచరిక పాలనను తలపిస్తుందన్నారు. ప్రజా సమస్యలు పట్టని, ప్రగతి భవన్ కే పరిమితమయ్యే కేసీఆర్ ను సాగనంపే సమయం ఆసన్నమైంది అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డిని గెలిపిస్తే పాన్ డబ్బాల నుండి రియల్టర్ల దాక వసూళ్లు మొదలవుతాయన్నారు. ఆయన మల్ రెడ్డి కాదని మాల్ రెడ్డి అని హెద్దేవా చేశారు.కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యయాదవ్ మాట్లాడుతూ ఇప్పటికి మంచిరెడ్డి 15ఏండ్లు పాలించాడు. అసైన్డ్ భూములు, పట్టాభూములు పేదల బెదిరించి కొనుక్కొని కోట్లు సంపాదించాలని ఆరోపించారు. యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్మాట్లాడుతూ యాచారం మండలంలో ఏదైనాఅభివృద్ధి జరిగిందంటే అది కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే జరిగిందని అన్నారు.మంచిరెడ్డికి నియోజకవర్గంలో జనాల గోసలు తెలియవని, భూముల సర్వే నెంబర్లు మాత్రంమొత్తం తెలుసని ఎద్దేవా చేశారు. ఈసారి కాంగ్రెస్, బీఆరెస్ పార్టీలకు బుద్ధి చెబుతామని,బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామనిఅన్నారు. నోముల దాయనంద్ గౌడ్ కి ఓటువేసి ఇబ్రహీంపట్నం గడ్డమీద బీజేపీ జెండాఎగురవేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, పోరెడ్డినర్సింహా రెడ్డి, బూర మల్సూర్ గౌడ్, అంజయ్యయాదవ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిశ్రీనివాస్ నాయక్, ఎంపీపీ కొప్పు సుకన్య భాషా,నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు, ఉపసర్పంచులుమేకల యాదగిరి రెడ్డి, పోలేపల్లి వినోద్, బొంగురఘు గౌడ్, ప్రేమ్ కుమార్, గార్ల వెంకటయ్య,నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి

- పెద్దమ్మతండా నుండి భారీ సంఖ్యలో బీజేపీలో చేరిక

-బీజేపీ గెలుపుకోసం అందరం పాటుపాడుద్దాం



మహేశ్వరం,మేజర్న్యూస్(నవంబరు22): బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కురుకుపోయింద ని ,బిఆర్ఎస్ను ఇంటికి పంపలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దమ్మ తండా గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గన్యా నాయక్,సీనియర్ నాయకులు రవి నాయక్,కిరణతో పాటు దాదాపు 250 మంది సర్పంచ్నీలా మోహన్ నాయక్, ఎంపీటీసీ అనితా కృష్ణనాయక్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందె ల శ్రీరాములు యాదవ్ , జిల్లా అధ్యక్షులు నర్సింహ్మారె డ్డి,రాష్ట్ర బీజేపీ అధకార ప్రతినిధి తూళ్ల వీరేందర్గౌడ్,ఎమ్మెల్సీ ఏవిఎన్రెడ్డిల సమక్షంలో బీజేపీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకే గూటి పక్షలని, ప్రతి ఒక్కరూ ఓటు భ్యాకుగా మారి కమలం పువ్వు గుర్తులపై ఓటు వేసి కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బుద్ది చెప్పాలని సూచించారు.మహేశ్వరంలో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు బిఆర్ఎస్ ,కాంగ్రెస్ ఎంఐఎంలు కలసి కలసి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టలని పిలుపునిచ్చారు.తొమ్మిదన్నరేండ్ల పాలనలో దళితులు రైతులు ,నిరుద్యోగులు అందరిని బిఆర్ఎస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు.తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తుకు వస్తారని, ఎన్నికల తర్వాత కనిప్పించరని తెలిపారు.ప్రధాన మంత్రి మోడీ పథకాలకు ఆకర్శిలై ప్రతి ఒక్కరూ బీజేపీ పార్టీలో చేరుతున్నారని అన్నారు.మహేశ్వరం బీజేపీ గెలుపు స్పష్టంగా కన్పిస్తుదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజేపీ బూత్ అధ్యక్షులు రూప్సింగ్ ,గోపాల్ నాయక్,భీంసింగ్,కిషన్,మోహన్ నాయక్, భూపాల్రెడ్డి, సర్పంచ్లు మసారం చంద్రయ్యగౌడ్, రఘుపతి గౌడ్,కాసుల సురేష్ బుగ్గని శంకర్, అనంతయ్యగౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్రెడ్డి, మమత లింగం, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ప్రచారంలో పాల్గొన్న బుక్క వేణుగోపాల్





శంషాబాద్, మేజర్న్యూస్ (నవంబర్ 22) : కరీంనగర్ బీజేపీ అభ్యర్థి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపు మేరకు ఆయనకు మద్దత్తుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు బీజేపీ కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్. కరీంనగర్ నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీసీలకు మద్దత్తు పలుకుతూ బీసీ సీఎం అభ్యర్తిని ముఖ్యమంత్రి చేస్తానన్న భారతీయ జనతాపార్టీకే మీఓటేయ్యాలి బీసీల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ఈ సందర్బంగా బుక్క వేణుగోపాల్ అన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం

● 3 లక్షల 18 వేల తలసరి ఆదాయంతో దేశంలోనే మొదటి స్థానం ● ఐటి కాలేజ్,పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు ● గండేడ్,మహ్మదాబాద్ మండలాలను వికారాబాద్ జిల్లాలో విలీనం చేసేందుకు కృషి ● కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3గంటల కరెంటు ● మహేష్ రెడ్డి నా కొడుకుతో సమానం ఆశీర్వదించి ఆదరించండి ● రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ● పరిగిలో ప్రజా ఆశీర్వాద సభ ● మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా ● పరిగి ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి


.సభలో మాట్లాడుతున్న మహేష్ రెడ్డి

కుల్కచర్ల రూరల్ (పరిగి), మేజర్ న్యూస్ (నవంబర్ 22):బిఆర్ఎస్ పాలనలోనే పరిగి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. కాంగ్రెస్ మోసకారి పార్టీ అని, తెలంగాణను ఇక్కడి ప్రజలను 60 ఏండ్లు గోస పెట్టిన పార్టీ అని అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి మండల కేంద్రంలో జింఖానా ప్రాంగణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. అంతకుముందు ఇటీవలే మృతి చెందిన మాజీ డిప్యూటీ స్పీక్ స్పీకర్ హరీశ్వర్ రెడ్డికి నివాళులర్పించారు. అనంతరం ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిగి నియోజకవర్గని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఓటువేసేటపుడు ఆలోచించి వేయాలని కోరారు. ఎన్నికలు రాగానే ఆగం కావద్దని సూచించారు. ఓటు వేసేటపుడు ప్రజలు కాంగ్రెస్ చరిత్రను కూడా ఆలోచించి ఓటు వేయాలన్నారు. 24 గంటల కరెంట్ వద్దని, 3 గంటల కరెంటు చాలని కాంగ్రెస్ అంటోందని తెలిపారు. 3 గంటల కరెంటుతో పొలం పారుతదా అని సీఎం ప్రజలను అడిగారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 80 లక్షల మందికి కంటి అద్దాలు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సొంత పెట్టుబడితో రైతు ఎప్పుడైతే వ్యవసాయం చేస్తాడో అప్పుడే నిజమైన బంగారు తెలంగాణ సాధ్యం అయినట్లున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దళారి వ్యవస్థ ఏర్పడుతుంద న్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి వారే పరిపాలన చేసుకునే విధంగా కృషి చేశామన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగడానికి దళిత బంధు ఏర్పాటు చేసి తోడ్పాటు అందించామన్నారు. 100 కోట్లతో మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేశామన్నారు. పరిగి నియోజకవర్గం లో ఐటి కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు చేస్తామన్నారు. మహ్మదాబాద్, గండేడ్


మృతిచెందిన హరీశ్వర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీఎం కేసీఆర్.

మండలాలను వికారాబాద్ జిల్లాలో విలీనం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. తలసరి ఆదాయం. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు తలసరి ఆదాయంలో దేశంలో మన ర్యాంకు ఎక్కడో ఉంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత తెలంగాణ 3.18 లక్షల తలసరి ఆదాయంతో దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నది. కడుపు నోరు కట్టుకుని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నం కాబట్టి ఇయ్యాల ఈ స్థాయికి వచ్చినం. తలసరి విద్యుత్ వినియోగం. 2014లో తెలంగాణ వచ్చినంక తలసరి విద్యుత్ వినియోగం 1,122 యూనిట్లు. ఇప్పుడు 2,040 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగంతో దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నాం అని కేసీఆర్ వివరించారు. మహేష్ రెడ్డి నా కుమారునితో సమానం మరోసారి ఆశీర్వదించి ఆదరించండి పరిగి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. అంతకు ముందు మహేష్ రెడ్డి మాట్లాడుతూ... కెసిఆర్ తో ఉన్న చనువుతో పరిగి నియోజకవర్గానికి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేశామన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు కూడా కెసిఆర్ సానుకూలంగా ఉన్నారని అన్నారు. మహ్మదాబాద్ గండేడ్,మండలాలను వికారాబాద్ జిల్లాలో విలీనం చేయాలన్నారు. పరిగి ఐటి, పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు చేయాలన్నారు. స్పందించిన సీఎం కేసీఆర్ హామీలన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు కేశవ రావు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ మేయర్ బోంతు రామ్మోహన్, వివిధ మండలాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


సభకు హాజరైన జనం

# వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే...

● ఎన్నారం గ్రామంలో ఇంటింటికి ఆరు గ్యారెంటీ పథకాలపై అవగాహన ● ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య చేతన్


ఎన్నారం గ్రామంలో ప్రచార రథంపై మాట్లాడుతున్న అనన్య.

కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేని, ఈసారి చేతి గుర్తుకు ఓటేసి మా నాన్నను ఆశీర్వదించాలని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య అన్నారు. బుధవారం కోటపల్లి మండలంలోని ఎన్నారం, నాసన్ పల్లి, నాసన్పల్లి తండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటి ప్రచారంతో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదలు అభివృద్ధి చెందారని, రైతులకు సబ్సిడీ, అర్హులైన నిరుపేదలకు మూడెకరాల ప్రభుత్వ భూమి, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ఏకకాలంలో రైతు రుణమాఫీ వంటి అద్భుతమైన పథకాలను అమలుపరిచి పేదల గుండెల్లో గూడు కట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ కావాలి అని 1200 మంది బలిదానాలు చేసుకుంటే చలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానన్న కెసిఆర్ నియంతలా మారి అప్పుల తెలంగాణ మార్చి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారని మండిప డ్డారు. ఎన్నికలు వస్తే చాలు పచ్చి అబద్ధాలు చెబుతూ అమాయకప్పు ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లు దండుకొని అధికారం చేతికి రాగానే ఎవరికి కనిపించకు ండా ఫామ్హౌస్కే పరిమితం అవుతాడని అన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే నాయకున్ని ఎంచుకుంటే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, 500 కు గ్యాస్ సిలిండర్, ఐదు లక్షల రూపాయలతో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరి, ప్రతి ఏట పదిహేను వేల రైతు బంధు వంటి అద్భుతమైన పథకాలను కాంగ్రెస్ పార్టీ తలపెట్టిందని అన్నారు. ప్రతి ఓటరు తమ బంధువులతో స్నేహితులతో చర్చించుకుని కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి అధికారంలోకి తెచ్చుకుందామని అందరితో అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, వెంకట్రాం రెడ్డి, మందుల శ్రీనివాస్, రాము నాయక్, రమేష్ నాయక్, వినోద్ నాయక్, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.



## నేడు వికారాబాద్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాక

● 50 వేల మందితో ప్రజా ఆశీర్వాద సభ ● వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్.

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 22): నేడు వికారాబాద్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రానున్నట్లు వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు 50 వేల మందితో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రానున్నట్లు తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ నలు మూలల నుండి భారీ ఎత్తున ప్రజలు హాజరైత ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. నేడు మద్యాహ్నం 1.00 గంటలకు ఈ సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. సభ ఏర్పాట్లు దాదాపు పూర్తి అయ్యాయని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ గెలుపుతోనే వికారాబాద్ అభివృద్ధిలో మలుపు

★ ఎమ్మెల్యే ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణీ డా.సబితా ఆనంద్.

మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్(నవంబర్22):వికారాబాద్ ఎమ్మెల్యేగా మరోసారి ఆనంద్ గెలిస్తేనే వికారాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్ తెలిపారు.బుధవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా మోమిన్‌పేట్ మండలం ఎన్కతల గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

## తిమ్మెపల్లీ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు బిఅర్ఎస్ పార్టీలో చేరిక

★ గులాబీ కండువా కప్పిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి


బిఅర్ఎస్ పార్టీలొ చేరుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

తాండూరు మేజర్ న్యూస్ ( నవంబర్ 22): తాండూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బి అర్ ఎస్ పార్టీ అధికారంలో ఉంటేనే సాధ్యం అవుతుంది అని, అందుకు గాను ఇంత వరకు ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగడమే నిదర్శనం అని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు తాండూరు సెగ్మెంట్ యా లాల మండలంలోని థిమ్మె పల్లీ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నర్సిమ రెడ్డి, కిస్ట ప్ప, తదితరులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిఅర్ఎస్ పార్టీలొ చేరారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బిఅర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ కలిగి ఉంది అని ఆయన అన్నారు కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగింది అని, మున్ముందు కూడా మరింత అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో యా లలా మండలం బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు సి. రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అక్బర్ బాబా, వైస్ ఎంపీపీ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్, స్థానిక కౌన్సిలర్ రఘు, వైస్ చైర్మన్ ఉమా శంకర్, పొట్లి మహారాజ్ గుడి ఛైర్మన్ బాను, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## -కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు -దొరల పాలనకు చరమగీతం పాడాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) ః కాంగ్రెస్‌పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఆరు గ్యారంటి కార్డులను అందజేశారు. గొల్లపల్లిలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, చేవెళ్లలో సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, ఆలూరులో జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, రావులపల్లి గ్రామంలో మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ స్వరూప ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అష్టాకష్టాలు పడ్డారని, వారి కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే తీరుతాయన్నారు. తెలంగాణ ప్రజలు కోట్లాడి సాధించుకున్న తెలంగాణ దొరల గడీలో బంధీగా మారిందన్నారు. దొరల పాలన పోవాలి... కాంగ్రెస్ రావాలి అని తెలిపారు. ఎన్నికలప్పుడు బీఆర్ఎస్‌నాయకులు ఓట్ల కోసం మాయమాటలు చెప్పుతారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6గ్యారంటి పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం, రూ. 500లకే గ్యాస్‌సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత



ప్రయాణం, ఇళ్లు లేని వారికి ఇంటి నిర్మాణంకు రూ. 5లక్షల సాయం, ఉద్యమకారుల కుటుంబాలకు 250గజాల ఇంటి స్థలం, రైతుభరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతియేటా రూ. 15వేల పెట్టుసాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12వేలు, వరి పంటకు రూ. 500 బోనస్‌గా ఇస్తామని, గృహాజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత కరెంట్, చేయూత ద్వారా నెలకు రూ. 4వేల పింఛన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ. 10లక్షల వరకు పెంచనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, లొంక శ్రీనివాస్‌గౌడ్, అనంతరాములుగౌడ్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు బ్యాగరి రాములు, గజ్జెల యాదయ్య, పొట్ట రామకృష్ణ, వెంకటయ్య తదితరులు ఉన్నారు.



# బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలి

## కే.మహేష్ యాదవ్, బండ నరేష్ యాదవ్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) : రాజేంద్రనగర్ నియోజ కవర్గంలో భారతీయ జనతా పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పోరేషన్ పార్టీ నాయకులు కే.మహేష్ యాదవ్, బండ నరేష్‌లు అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్పోరేషన్ పరిధిలోని 13 వ వార్డు ఇండస్‌వ్యాలీ, సాయిబాలాజీ, కేకే 1, హిమగిరి, వెస్టండ్ కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్రంలో ప్రధాని మోడీ అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారని వివరించారు. స్థానికంగా సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పదేళ్లు వెనక్కు తీసుకెళ్లారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) : ప్రజలు భారతీయ జనతా పార్టీని స్వచ్ఛందంగా కోరుకుం టున్నారని బీజేపీ ఉపాధ్యక్షులు అభిలాస్‌రెడ్డి, ఎస్సీ మోర్చ అధ్యక్షులు గోపాల్, జనసేన పార్టీ నాయకులు చరణ్‌గౌడ్ , మనీష్‌గౌడ్‌లు అన్నారు. బుధవారం బీజేపీ ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ నాయకులు సైతం పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి బీజేపీ, జనసేన పార్టీలను ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలు ఎక్కడకు వెళ్లినా బీజేపీ, జనసేన పార్టీలకు మద్దతును తెలుపుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి రామకృష్ణారెడ్డి, నవీన్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు మళ్ళీ బిఆర్ఎస్ దే.. -భారీ మెజార్టీతో ప్రకాశ్‌గౌడ్‌ని గెలిపించుకుందాం





మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్ గౌడ్‌ని గెలిపించుకుందాం అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని పలు కాలనీలలో మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ 10 సంవత్సరాలలో ఎంత అభివృద్ధి చెందిందో మెము చెప్పాల్సిన అవసరం లేదని మీ కళ్ల ముందు కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అపద్దపు హామీలు నమ్మి తెలంగాణను మళ్లీ పది సంవత్సరాలు వెనకకు తీసుకెళ్లవద్దని అన్నారు. ప్రకాశ్‌గౌడ్‌ను మళ్లి గెలపించుకొని అభివృద్ధిలో మందుకు దూసుకెళ్థామని అన్నారు. ప్రతి ఒక్కరు ఒకరిని ఒకరు తెలంగాణ వచ్చిన తరువాత ఏం జరిగింది తెలుసుకొని మాట్లాడుకోని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, మైనార్టి ప్రసిడెంట్ బషీర్, నాయకులు ధన్‌రాజ్, శ్రీరాములు, రఫిక్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో బిజెపికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్22):జల్ పల్లిలో బిజెపికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.ఎస్సీ వర్గీకరణకు ప్రధాన మంత్రి హామి ఇచ్చిన నేపథ్యంలో జల్ పల్లి మున్సిపాలిటీలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు, బుధవారం జల్ పల్లి మున్సిపల్ 16వ వార్డు బిజెపి కౌన్సిలర్ బుడమల యాదగిరి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపికి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో గొరిగే మల్లేష్, ఈరంకి నర్సింగ్ రావు, దిలీప్ గౌడ్, గౌర మురళి, శ్రీకాంత్, వై సుదర్శన్,మల్లేష్,గౌర శంకర్, బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు అధికారంతోనే అన్నివర్గాలకు సమన్యాయం

## – చంద్రాయన్‌పల్లి కాంగ్రెస్ నేత ఆమనగంటి రమేష్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం దక్కుతుందని మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆమనగంటి రమేష్‌రెడ్డి అన్నారు. ప్రజలంతా ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో హస్తం గుర్తుకు ఓటువేసి కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. చంద్రాయన్‌పల్లి గ్రామంలో ఆమనగంటి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలు, పథకాలను రమేష్‌రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కసిరెడ్డి రాంరెడ్డి, జగ్గారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హరిప్రసాద్, బాల్‌రాం, ముత్తయ్య, గడుసు తానయ్య(మేస్త్రీ), గడుసు దాసు, జెనిగెల శ్రీకాంత్, కుమార్, పర్వతాలు, సురేష్,, బైకని అశ్వినీయాదవ్, గడుసు లక్ష్మయ్య, గడుసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదలతో ముందుకు సాగితే అసాధ్యాన్ని సుసాధ్యం చేయొచ్చు

★హైకోర్టులో సబార్డినేట్ ఉద్యోగం సాధించిన పబ్బె శివను సత్కరించి అభినందించిన మాజీ ఎంపిపి



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): పట్టుదల ముందుకు సాగితే ఎంతటి కష్ట తరమైన పనిని కూడ సాధ్యం చేయొచ్చని ఉమ్మడి మండలాలమాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ అన్నారు. సమాజాభ్యుయానికి పాటుపడే యువతను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు ముందుండాలని ఆయన కోరారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామానికి చెందిన పబ్బె శివ తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో సబార్డినేట్‌గా ఉద్యోగం సాధించారు. ఈ మేరకు బుధవారం స్థానిక నాయకులు మంకాల శ్రీశైలం, యువజన సంఘాల సభ్యులతో కలిసి మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ పబ్బె శివను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగి శివ హైకోర్టులో ఉద్యోగం సాధించడం చేగూర్ కే గర్వకారణమని, శివను ఆదర్శంగా తీసుకొని యువతీ, యువకులంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ

## సోనియమ్మ నోటి నుంచి వచ్చిన మాట

- రోహిత్ రెడ్డిని గెలిపిస్తే.... గబ్బర్ సింగ్ టాక్స్ వసూల్
- తాండూర్ ప్రాంత ప్రజలు రోహిత్ రెడ్డి మాయ మాటలు నమ్మకండి
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి



మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్22): తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ మాట ఇస్తే మాట తప్పని సోనియమ్మ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంబడి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యను వీకెన్సీలను తెలుసుకొని మెగా డీఎస్సీ ఏస్తామని సోనియమ్మ నోటి నుండి వచ్చిన మాటని యువత ధైర్య పడకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చేతి (నీతి) గుర్తుకే ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు మండల పరిధిలోని కరణ్ కోట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ శరన్ బసప్ప, కరణ్ కోట్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ లు సుమారుగా ఒక 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో పేద యువతకు ఒక ఉద్యోగం కల్పించలేక పోయిందని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మెగా డీఎస్సీ తో పాటు మరో డీఎస్సీ ఏసినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. కెసిఆర్ కుటుంబ పాలనకి ప్రజల బాగోగుల గురించి పట్టిన పాపాన పోలేదని పేర్కొన్నారు. శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు అభివృద్ధి పై మాట్లాడమని అంటే లోకల్ నాన్లోకల్ మాట్లాడడమే తప్ప నాపై లేనిపోని ఆరోపణలు చేయడం ఆయనకు మంచిది కాదని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి నా ఇల్లు నా పిల్లలు ఇక్కడే చదివిరని అన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరులో యువతకు చెడు వ్యసనాలకు బానిస చేస్తున్నారని అన్నారు. తాండూరు ప్రాంతంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారా నిరుపేదలకు ఒక ఇల్లు కట్టించారా అందించారా, ఏ గ్రామానికి వెళ్లిన ఏముంది గర్వకారణము తెల్ల రేషన్ కార్డు ఇవ్వడంలో విఫలము, వృద్ధులకు పింఛన్ ఇవ్వడంలో విఫలం, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు వృద్ధులు వితంతులు పింఛన్లకు అర్హులైన వారు గత ఐదు నాలుగు సంవత్సరాల నుండి దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు వారికి పెన్షన్ ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్న అమ్మా అని పేర్కొంటూ రాత్రి సమయంలో మూడు ఫేజుల కరెంటు ఇస్తున్నారని గుర్తు చేశారు. పగటి సమయంలో రెండు పేసుల రెండు పేసుల, కరెంట్ అందిస్తూ పరిశ్రమలకు అమ్ముకుంటున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట ప్రభుత్వమని అన్నారు. లోకల్ లోకల్ అంటూ, లోకల్ లో ఉన్న పెన్నా, ఐ సి ఎల్ సి సి ఐ,కంపెనీలలో మామూలు తీసుకొని యువతకు మొండి చెయ్యి చూయిస్తున్నారని పేర్కొన్నారు, బి ఆర్ బి ఎల్ కంపెనీలో ప్రజలకు 1100 మందికి ఉపాధి కల్పిస్తున్న అని పేర్కొన్నారు నేను ఇప్పటివరకు వార్డ్ నెంబర్ సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి పదవులు అనుభవించాను, ప్రజలతో మమేకమై, ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వాడిని తాండూరు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తాను. ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి ఒకసారి అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి నా పేరు బియ్యాని మనోహర్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, ఉత్తమ్ చంద్, ధారాసింగ్, రాజ్ కుమార్, పిఎసిఎస్సి చైర్మన్ రవి గౌడ్, రామచంద్ర రెడ్డి గౌతాపూర్, రాందాస్ వడ్డే శ్రీనివాస్ భరత్ రెడ్డి, పవన్ కళ్యాణ్, పాల్గొన్నారు.



పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు,

# బోడుప్పల్లో 15వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

- మంత్రి మల్లారెడ్డికి ఓటమి భయం పుట్టింది
- ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ జయాన్ని ఎవరు ఆపలేరు
- కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్



ప్రచారంలో వజ్రేష్ యాదవ్

**బోడుప్పల్, మేజర్‌న్యూస్(నవంబర్22):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహరెడ్డి అధ్వర్యంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ కు మద్దతుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పండు గౌడ్ పాదయాత్ర చేస్తూ ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్వేష్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చెప్పే గారడి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, కెసిఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నీటి మీదే రాతలే అని,కాంగ్రెస్ పార్టీ ఆమోదయోగ్యమైన ప్రజలందరికీ ఉపయోగపడే ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు, ప్రజలు కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మంత్రి మల్లారెడ్డి వర్గం ఓటమి భయంతో ప్రజలను ప్రలోభ పెట్టేందుకు శతవిధాల ప్రయత్నాలు ప్రారంభించారని, ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకోలేరని ప్రజలు ఇతర పార్టీల మాయమాటలు నమ్మకుండా హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధికతో మెజార్టీతో గెలిపించి మంత్రి మల్లారెడ్డికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,15వ డివిజన్ నాయకులు,వివిధ కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికి తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తాము

★ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



రోడ్డు షోలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 22): అర్హులందరికి తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ మండలంలోని పెండ్లి మడుగు,పుల్‌మద్ది, అత్వెల్లి, కొంపల్లి, కొత్తగడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాద్ కుమార్‌కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులకు పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతి పార్టీ అని జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి రేవంత్ రెడ్డి హయంలో మళ్లీ ఇందిరమ్మ పాలన రాబోతుందని, అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకే సోనియమ్మ మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత వంటి 6 గ్యారంటీ పథకాలను తీసుకు వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మన ప్రాంతం బాగుపతుందన్నారు. వికారాబాద్ మెతుకు ఆనంద్ తో అభివృద్ధికి నోచుకోలేదని, శిలాఫలకాలు తప్ప అభివృద్ధి కన్పించడం లేదని మండిపడ్డారు. 9 సంవత్సరాలు గా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రోడ్లను పట్టించుకోలేదని,ఎమ్మెల్యే ఆనంద్ ఒక కొత్త రోడ్డు వేసిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ కోసం పని చేయడం లేదని,వచ్చే ఎంపీ ఎన్నికలో ఆయనకు సులభం కావడం కోసమే నాయకులతో మంతనాలు చేస్తున్నారని ఆరోపించారు. వికారాబాద్ ప్రజలు ఎంపీ రంజిత్ రెడ్డి డబ్బులు ఇస్తే లొంగరని, నిజాయితీగా ఉండే కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ప్రజలు ఓట్లు వేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అధికారంలో వచ్చిన వెంటనే 6గ్యారెంటీ లను తప్పక అమలు చేస్తామని వివరిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, అత్వెల్లి సర్పంచ్ మోహన్, పీలారం మహిపాల్ రెడ్డి, కిషన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలతో గని భూముల సర్వే హద్దుల గుర్తింపు

★ మైనింగ్ ఏడి జాకబ్



సర్వే చేస్తున్న మైనింగ్ అధికారులు.

తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్22):తాండూరు మండల పరిధిలోని ఓగిపూర్ గ్రామానికి చెందిన బసంత్ పటేల్ సర్వేనెంబర్ 65 హెచ్ లో తన భూమిని మైనింగ్ చేసుకోవడానికి అనుమతుల నిమిత్తమై మైనింగ్ శాఖను కోరగా కోర్టు ఆదేశాల మేరకు బుధవారం మైనింగ్ ఏడి జాక బ్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి హద్దులను గుర్తించినట్టు పేర్కొన్నారు. ఇట్టి పంచినామను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. కోర్టు ఆదేశాలు వచ్చేవరకు ఇలాంటి మైనింగ్ తవ్వకాలు చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ సర్వేయర్ లక్ష్మీనారాయణ,టెక్నికల్ అసిస్టెంట్ నాగలక్ష్మి, బాధితుడు బసంత్ పటేల్ పాల్గొన్నారు.



# మొగ్లిగుండ్ల బిఆరయస్ సర్పంచ్ అంజమ్మసంగప్ప తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరిక

మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్22)మర్పల్లి మండలంలోని మొగ్లిగుండ్లసర్పచ్ బిఆర్‌యస్ ముష్టి అంజమ్మసంగప్పలు తనఅనుచరులైన సుమారు 50 మందితో కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రీ ప్రసాద్‌కుమార్‌సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తన గ్రామంలో టిఆర్‌యస్ వారు ప్రచారానికి వచ్చి కనీసం సర్పంచ్‌అనికూడా చూడకుండా తమను ఆహ్వానించకపోవడం తో మనఃస్థాపం చెంది ఈ అబద్దాల బిఆర్‌యస్‌ను వీడడమే ముఖ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన అనుచరులు తెలిపారు..చేరిన వారిలో బిఆర్‌యస్ నాయకులు టి.భస్వరాజ్,కే.భస్వరాజ్ టి.భస్వరాజ్, సి.నర్సింలు, సి.రాములు, కె.పాండు,



కే.విట్టల్ భస్వారాజ్,రాంచెంద్రి,భి.వెంకటేశ్,తదితరులు చేరారు.

సీఎం కెసిఆర్ తాండూరుకు రాకతో

# గులాబీ మయంగా తాండూరు

● ఎక్కడ చూసినా గులాబీ జెండాలు, కటౌట్లు దర్శనమిచ్చాయి ● జోరుహోరుగా సాగిన సీఎం సభ



హెలికాప్టర్ దిగుతున్న సీఎం కేసీఆర్.

తాండూరు,మేజర్‌న్యూస్(నవంబర్ 22)ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బుధవారం నాడు తాండూరుకు రావడంతో పట్టణం ఎక్కడ చూసినా గులాబీ మయంగా మారింది.పట్టణంలోని విలీయమున్ పాటశాల మైదానంలో ప్రజా ఆశీర్వాద సభ జరిగింది.ఈ సభకు సీఎం కెసిఆర్ తొపాటు రాష్ట్ర సీనియర్ నేతలు మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,ఈ ప్రాంతానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఎం కెసిఆర్ హెలికాప్టర్‌లొ హైదరాబాద్ నగరం నుంచి నేరుగా మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో తాండూరుకు చేరుకున్నారు. తాండూరు లోని ఎన్నికల సభకు చేరుకొని ముందుగా ఐదు నిమిషాల పాటు పైన హెలికాప్టర్ చక్కర్లు కొట్టి హెలిప్యాడ్‌లో ల్యాండ్ ఐనది. సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు రాగానే ప్రజలు పెద్ద ఎత్తున కేరింతలతో హోరెత్తించారు.ఈ సభకు ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు.సీఎం కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణను సాధించుకున్న తీరు అమలు జరుపుతున్న అభివృద్ధి, మున్ముందు అమలు చేసే విధానం గురించీ వెల్లడించడంతో ప్రజలు జేజే లు పలికారు.ఈ కార్యక్రమంలో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి,ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితొ పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తాండూరులో రేపు ప్రారంభంకానున్న

# వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్

● విశాలమైన ప్రాంతంలో నిర్మించిన కన్వెన్షన్ హల్
● ప్రతి ఒక్కరికీ ఆహ్వానం
● మాజీ ఛైర్మన్ విఠల్ నాయక్ పిలుపు



వినాయక కన్వెన్షన్ ప్రోపరెటర్ విఠల్ నాయక్

తాండూరు,మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ఃతాండూరు పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్‌లో కొత్తగా నిర్మించిన వినాయక కన్వెన్షన్ ను రేపు శుక్రవారం నాడు ప్రారంభించనున్నారు.ఉదయం పదకొండు గంటల ఇరవై ఐదు నిమిషాలకు పూజ కార్యక్రమం జరుగనుంది.ఈ వినాయక కన్వెన్షన్ ప్రోపరేటర్ ఐన తాండూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ విఠల్ నాయక్ అందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్మాణాన్ని చేపట్టారు.విశాలమైన ప్రాంతంలో దాదాపుగా నాలుగు ఎకరాల్లో ఈ వినాయక కన్వెన్షన్ హల్ ను ఆధునిక పద్దతిలో అన్నీ సౌకర్యాలతో కూడి నిర్మించారు.ఈ కన్వెన్షన్ హల్ నిర్మాణంతో పాత కుంట ప్రాంతానికే కళ వచ్చింది. పూజ కార్యక్రమంకు రావలని ప్రతి ఒక్కరికీ ఇన్విటేషన్ కార్డులు ఇచ్చినట్లు ప్రోపరెటర్ విఠల్ నాయక్ చెప్పారు.అందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్మాణాన్ని చేపట్టి,అన్నీ సౌకర్యాలు కల్పించినట్లు అయన అన్నారు.అందరూ వచ్చి అథిద్యాన్ని స్వీకరించాలని కోరారు.

నియోజవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దమా?

రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) : శంషాబాద్ మున్సిల్ పరిధిలో చారిన గర్, రాళ్లగూడ, సాతాంరాయ్, ఎర్పోర్టు కాలనీ, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. భారీ రోడ్డుషో నిర్వహించి ఇంటింటి, గల్లీగల్లీ ఆప్యాయంగా పలకరిస్తు ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... ప్రజలార ఒక్కసారి మీ శ్రీనివాస్ రెడ్డికి అవకాశమిచ్చి చూడండి రాజేంద్రనగర్ అభివృద్ధి ఎలావుండాలో చేసిచూపిస్తా న్నన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం అభివృద్ధిపై ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్ బహిరంగ చర్చకు సిద్దమా...? అని ప్రశ్నించారు. 15 ఏళ్ల తన పదవీకాలంలో అసంబ్లీలో నియోజక వర్గ సమస్యలపై ఏనాడు చర్చించిన పాపాన పోలేదన్నారు. శంషాబాద్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన వారికి ఈ సారి ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. ఇంటింటింకి మంచినీళ్లు కూడా ఇవ్వలేని వారు ఎమోఖంతో ఓట్లడుగుతారన్నారు. ఇక్కడ బీజేపీ గెలు ఖాయమని బీఆర్ఎస్, కాంగ్రేస్, ఎంఐఎంలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అందుకని ప్రజలకు నేను తెలియ చేయునది ఏమనగా మన అభివృద్ధి కావాలంటే బీజేపీకి మాత్రమే ఓటేయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నందకిశోర్, శంషాబాద్ టౌన్ బీజేపీ అధ్యక్షులు దేవేందర్ బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





# జిల్లాలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా చేపడుతున్నాం

## ★ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః జిల్లాలో ఎన్నికల నిర్వహణ కు ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతం ఎన్నికల అధికారులకు తెలిపారు.బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్, తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతం, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. జిల్లాలో శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం, అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్,మాట్లాడుతూ... కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటింగ్ వివరాలతో కూడిన స్లిప్పులను సైతం ఇప్పటికే జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో సగటున 80 శాతం పంపిణీ పూర్తి చేశామని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా ఓటరు ఫోటో గుర్తింపు కార్డులు (ఎపిక్) లను పోస్టల్ శాఖ ద్వారా నేరుగా ఓటర్లకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని, కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్ల బృందాలు జిల్లాకు చేరుకున్నారని తెలిపారు. 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులు కలుపుకుని మొత్తం 1070 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించామని, వారి ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఓటును స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హోమ్ ప్రక్రియ చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామ ని, ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటు సేకరణ జరిపేలా గట్టి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇప్పటికే రెండు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కల్పించా మన్నారు. శిక్షణ కేంద్రాల వద్దే ఫెసిలిటేషన్ సెంటర్ లను నెలకొల్పి పోలింగ్ విధుల్లో నియమించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించు కునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులు సహా ఇతర ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను ఈ.సీ దృష్టికి తెచ్చేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన సీ.విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఆ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిం దిగా ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ గడువులోపు అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం రిసీవింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నెలకొల్పి పక్కాగా ఏర్పాట్లు చేశామని, తెలిపినారు వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు,కృష్ణారెడ్డి, దేవసహాయం, విజయకుమారి, ఖాసీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దోమలో జోరుగా ప్రచార హోరు

## ★ ఉత్సాహంలో బీఆర్ఎస్ శ్రేణులు



రోడ్డు షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



రోడ్డు షోలో పాల్గొన్న గ్రామస్తులు.

దోమ,మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః ఎన్నికలకు మరో వారం రోజుల గడువు ఉండడంతో దోమ మండలం లో ఏంఎల్ ఎ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి, జెడ్పీటీసీ నాగిరెడ్డి, ఆయా గ్రామాల పార్టీ మ్యూకులతో కలిసి రెండూ రోజులుగ నిర్వహించిన ఎన్నికల ప్రచార హోరు ఉత్సాహంతో ముందుకు నడుస్తుంది. దోమ మండల పరిధిలోని గుముడల్ నుండి ప్రారంభము చేసిన ప్రచార హోరు సోమ మంగళ వారాల్లో దాదాపు 24 గ్రామ పంచాయతీ లు పూర్తి చేశారు. ఏ గ్రామానికీ వెళ్ళిన ప్రజలు బ్రహ్మ రథం పట్టడంతో బీఅర్ఎస్ శ్రేణులుల్లో నూతన ఉత్సాహం కనబడుతుంది. ఏంఎల్ఎ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డీ జెడ్పీటీసీ నాగిరెడ్డి, స్తానిక నాయకులు రాష్ట్రంలో అమలు అవుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడం తొ ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది ఏ గ్రామములో చూసిన అభ్యర్థికి స్వాగతం పలికే కార్యక్రమాల లో కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని చేస్తున సందడి అంతా ఇంతా కాదు గంటలో ఒక గ్రామం ముగించు కుందం అని అనుకుంటే ప్రతీ గ్రామంలో రెండూ మూడూ గంటలు పట్టడం తొ రాత్రి తొమ్మిది గంటలకు కుడా ప్రచార హోరు ఉత్సాహంతో నడుస్తుంది దోమ మండల కేంద్రము తో పాటు అన్ని గ్రామాల్లో భారీగా ప్రజలు హాజరు అవుతున్నారు.

**కాంగ్రెస్స్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..**

కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న కల్ల బొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దు అని అభ్యర్థి మొదలు కోని కింది స్థాయి నాయకుల వరకు అదే నినాదం చేస్తుండడం గత పదేళ్ల క్రితం కాంగ్రెస్స్ పార్టీ అధికారంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడూ ఉన్న పరిస్థితులు ప్రజలకు వివరిస్తుండడం వల్ల ప్రజలు కూడా పదేళ్ల కిందట ఉన్న పరిస్థితులు బేరీజు వేసుకుంటున్న ముఖ్యంగా కరెంట్ పెన్షన్ రైతు బందు వంటి అమలు అవుతున్న అనెక జనకర్ష్ పతకాలతొ పాటూ ప్రస్తుతం పెంచే పెన్షన్లు మళ్ళి సౌభాగ్య లక్ష్మి కొత్త పతకము ద్వారా 3 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం తొ కేసిర్ ను మళ్ళి నమ్మే స్థితికి ప్రజలు దరిదాపుల్లో ఉ న్నారని తెలుస్తుంది.

**రైతుల్లో కరెంట్ చర్చ..** మూడూ అయిదు గంటల కరెంట్ చాలు అన్న కాంగ్రెస్ నాయకుల ప్రకటనలు అలాగె పది అసుపర్ల మోటార్లు బిగించుకోవలి అని స్వయంగా పిసిసి అధ్యక్షుడు చెప్పరాని వింటున్న వార్తల పట్ల రైతాంగ కాంగ్రెస్ వస్తె నిజంగానే కరెంట్ సమస్య వస్తుంది అని చర్చించి కోవడం కొసమెరుపు పదేళ్ల కిందటే కరెంట్ ఇప్పటి కరెంట్ గురించి రైతాంగం గృహిణులు చర్చించి కుంటున్నారు. తెలంగాన వచ్చాకే కరెంట్ బాగుంటుంది అని అలాగె రైతు భీమా మాదిరి భూమి లేని వారికీ కుడా ఇన్సూరెన్స్ చెసి సాధారణ చావులకు కుడా భీమా వర్తించేలా ఇస్తున్న హామీ పట్ల కుడా చాల మంది స్వాగతిస్తున్నారు ఏది ఏమైనా మళ్ళిపరిగిలో మహేష్ రెడ్డి రాష్ట్రంలో కేసిర్ సీఎం అయ్యి హ్యాట్రిక్ సాధిస్తరెమో అని విద్యావంతులు యువకులు చర్చింకుంటున్నారు.

కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

# ఇండోమెంట్ మాజీ రెవెన్యూ కమీషనర్ శివ శంకర్ కుటుంబ సభ్యులు



స్వామి వారి సేవలో శివశంకర్ కుటుంబ సభ్యులు

కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః కార్తీకమాసోత్సవం పురస్కరించుకుని కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారిని ఇండోమెంట్ మాజీ రెవెన్యూ కమిషనర్ శివ శంకర్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. బుధవారం సాయంత్రం కుటుంబసమేతంగా విచ్చేసిన మాజీ కమిషనర్ గర్భగుడిలోని ములవిరాట్ కి పంచామృతలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ మేరకు ఆయనకు ఆలయ చైర్మన్ తటాకం రమేష్ శర్మ, ఆలయ పండితులు సాదరంగా ఆహ్వానించి స్వామి వారి ఆశీర్వచనం అందజేశారు.

# తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు



తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరి బీఆర్ఎస్ కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 22): కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి నివాసంలో మెట్లకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కురుమ గొల్ల సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. గోపాల్, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మల్లేశ్, రామక్రిష్ణ, నరేశ్, భరత్‌కుమార్, చందు, టి.నరేశ్, రవి, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మయ్య, పి.రవి, మొగులయ్య, శాంతయ్య, అశోక్, అనంతయ్య తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలతో తిరుపతిరెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిములునాయుడు, సీనియర్ నాయకులు మల్లేశ్, టౌన్ ప్రసిడెంట్ దశరథ్‌యాదవ్, టౌన్ వైస్ ప్రసిడెంట్ శ్యామయ్యయాదవ్, యూత్ అధ్యక్షుడు దోమ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబరు 22): కొడంగల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని మైసమ్మగడ్డతండాకు చెందిన బీఆర్ఎస్ ఉప సర్పంచ్ కేతావత్ రాములునాయక్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణ, ఏఐసీసీ సెల్వరాజ్, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, జిల్లా వైస్ ప్రసిడెంట్ ఎరుపుమళ్ల అంజిల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదవరెడ్డి, గున్న గోవర్దన్‌రెడ్డి, గున్న రాంగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించి నియంతపాలనకు చరమగీతం పాడాలి

**-మాడ్గుల మండలం దొడ్లపహాడ్, ఫిరోజ్‌నగర్, నాగిల్ల, కాత్రగానితాండ, గుడితాండ, కొల్కులపల్లి, నర్సాయపల్లి, సండ్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతిల్లో గడప గడపకు కాంగ్రెస్ -టిపిసిసి అధికార ప్రతినిధి బాలాజీసింగ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లుగౌడ్, జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి పద్మారెడ్డి, మాజీ ఎంపిపి రాంరెడ్డి, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డిలతో కలిసి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి -కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలతో పాటు మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలను తూచా తప్పక అమలుచేస్తామని భరోసా**









మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): మాడ్గుల మండలం దొడ్లపహాడ్, ఫిరోజ్‌నగర్, నాగిల్ల, కాత్రగానితాండ, కొర్రతాండ, గుడితాండ, కొల్కులపల్లి, నర్సాయపల్లి, సండ్రాల్లగడ్డతాండ, తోడేలుగుండుతాండ, మర్రిబండతాండలల్లో బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి ముఖ్య అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, మాడ్గుల జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు గౌరవరం పద్మారెడ్డి, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, కాంగ్రెస్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దొడ్లపహాడ్ గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని ఫిరోజ్‌నగర్‌లో సర్పంచ్ కూకుట్ల వెంకటమ్మజంగయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం నాగిల్లలో మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, ఎంపిటిసి పాలకూర్ల నారమ్మల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే పథకాలను వివరించారు. అనంతరం మండల పరిధిలోని కాత్రగానితాండ, కొర్రతాండల్లో ప్రచారం నిర్వహించిన అనంతరం గుడితాండకు చేరుకోగా సర్పంచ్ కాత్రావత్ స్వప్నసురేష్‌నాయక్, ఉపసర్పంచ్ శోభఅమృనాయక్, వార్డుసభ్యులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి, నేతలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా గిరిజన మహిళలు, తాండనాయకులతో కలిసి జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి ఆడిపాడారు. అనంతరం గ్రామపంచాయతి ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని పకీరతాండ గ్రామపంచాయతికి చెందిన మాజీ జడ్‌పిటిసి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరగా గుడితాండతో పాటు వివిధ తాండాలకు చెందిన పలువురు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం కొల్కులపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్‌షోలో పాల్గొన్న అనంతరం నర్సాయపల్లి గ్రామంలో ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కసిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్‌ను గెలిపించి నియంత పాలనకు చరమగీతం పాడాలని కోరారు. కాంగ్రెస్‌తోనే కల్వకుర్తి అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలుచేసే 6 గ్యారెంటీలతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమైతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దుగ్గింపూడి మర్రెడ్డి, బ్రాహ్మణపల్లి సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సిసెల్ మండల అధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య , అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, నాగిల్ల మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అందుగుల మాజీ సర్పంచ్ బైకని లక్ష్మమ్మ మృతి

★మృతురాలి కుటుంబానికి జడ్‌పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ రూ. 10వేల ఆర్థిక సహాయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): మాడ్గుల మండలం అందుగుల గ్రామ



మాజీ సర్పంచ్ బైకని లక్ష్మమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్, టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్ వెంటనే స్పందించి మృతురాలి కుటుంబానికి తక్షణ సహాయంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం సమకూర్చారు. ఈ మేరకు బుధవారం మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ పార్థీవదేహాన్ని గ్రామసర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, వార్డుసభ్యులు, కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్‌పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ సమకూర్చిన 10వేల రూపాయలను సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్ మాజీ సర్పంచ్ కుమారుడు బైకని వెంకటయ్యయాదవ్‌కు అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బషీరుద్దీన్, యువజన కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పందుల వెంకట్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామనాయకులు రమణంపల్లి రమేష్, యాటేల్లి పర్వతాలు, కొప్పుల శ్రీను, సీత వెంకటయ్య, జెల్ల రమేష్, యాచారం వరుణ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులున్నారు.

## ఎంవిఎస్ఆర్ వ్యవస్థాపక సభ్యులు మాజీ చైర్మన్ ఎంబిఎస్ పురుషోత్తం కన్నుమూత



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 22); నాదర్గుల్లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల ఎం.వి.ఎస్ ఆర్ వ్యవస్థాపకంలో ఒకరైన ఎంబీఎస్ పురుషోత్తం (92) మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఎంబీఎస్ పురుషోత్తం ప్రముఖ పారిశ్రామిక వేత్త 1932 మే 26న జన్మించిన ఏ ఎం ఐ ఈ (ఎలక్ట్రానిక్స్) గ్రాడ్యుయేట్ అయిన పురుషోత్తం హైదరాబాదులోని ఎలక్ట్రానిక్స్ పరీక్ష బ్రహ్మ అభివృద్ధిలో చురుకుగా వ్యవహరించారు. అతను అనేక పరిశ్రమలు స్థాపించారు. వాటిలో కాదేవి ఇంజనీరింగ్ కంపెనీ మరియు సికింద్రాబాద్ ఇండస్ట్రీస్ ఉన్నవి ప్రధానంగా రక్షణకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ వస్తువులను విమర్శ చేస్తే తమ సొంత పరిచయం ప్రారంభించే ముందు అతను హైదరాబాద్ పోలీస్ వైర్లెస్ మరియు స్టేట్ బ్రాడ్కాస్టింగ్ విభాగాల్లో 12 సంవత్సరాలు పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు మాజీ అధ్యక్షులు అతని కంపెనీల సమూహము ఎనిమిది పేటెంట్లు కలిగి ఉంది మరియు దిగుమతి సత్యం నయం కోసం అవార్డులు పొందింది ఎగుమతుల ద్వారా విలువైన విదేశీ మారకద్రవ్యాలు సంపాదిస్తుంది 1920లో ఏర్పాటు అయినా మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక సభ్యుడిగా 1981 లో ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల 2011లో మాత్రం శ్రీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం చైర్మన్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... పురుషోత్తం వ్యవస్థాపక సభ్యుడిగా చైర్మన్గా ఇంజనీరింగ్ విద్యాభివృద్ధికి ఆయన మృతితో సొసైటీ మొదటి తరం శకం ముగిసిందని అన్నారు. సికింద్రాబాద్లోని పురుషోత్తం నివాసంలో ఆయన పార్థివ దేహానికి సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, సెక్రటరీ ఎం కృష్ణ కుమార్, కోశాధికారి జూపూడి సుధాకర్, సభ్యులు వాగ్దేవరావు, కశ్యప్ జితేంద్ర నాథ్, వెంకటేశ్వర్ గుప్తా సీతారాం, బాబు పవన్ పార్థసారథి, ఉమాదేవి, కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గ, వైఫ్ ప్రిన్సిపల్ మూర్తి, ప్రసన్న కుమార్, బోధన సిబ్బంది నివాళులర్పించారు. ఆయన తనయుడు సొసైటీ సభ్యులు ఏం ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాతృశ్రీ కళాశాలకు బుధవారం సెలవు ప్రకటించారు.

## జాతీయ ఐస్ స్కేటింగ్ ఛాంపియన్స్ పోటీకి ఎంపికైన చాణస్య గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్22): పిట్ట కొంచెం..కూత ఘనం.ఈ సామెతకి సరిగ్గా సరిపోతుంది ఈ 9ఏళ్ల చిచ్చరపిడుగు ఈరంకి చాణస్య గౌడ్. మామిడిపల్లి కి చెందిన తొమ్మిదేళ్ల ఈరంకి చాణస్య గౌడ్ అక్టోబర్ లో ఢిల్లీ గురుగ్రామ్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ ఐస్ స్కేటింగ్ 9వ వయసు విభాగం గ్రూపులో పోటీ చేస్తూ, ఐస్ మీద విశేషమైన పరాక్రమాన్ని ప్రదర్శించి, ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున నిర్మించబడిన తెలంగాణ ఐస్ స్కేటింగ్ షార్ట్ బ్లేడ్ లో రజతం సాధించింది. జనవరి 2024 లో జరిగే జాతీయ ఐస్ స్కేటింగ్ ఛాంపియన్స్ పోటీకి తెలంగాణ నుండి 10 సంవత్సరాల లోపు విభాగంలో చాణస్య గౌడ్ ఎంపికయింది.

## విజయవంతంగా దివ్య జ్యోతి శబరిమల యాత్ర



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్22): దివ్య జ్యోతి మహా పాదయాత్ర చేసి విజయవంతంగా అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణం అయ్యామని తెలిపారు శ్రీకాంత్ కత్తి స్వామి.గత నెల అక్టోబర్ 6న జల్ పల్లి గ్రామం నుండి ప్రవీణ్ ముదిరాజ్ గురుస్వామి, శివకుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో సూర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కత్తి స్వామి శబరిమల యాత్రకు వెళ్లారు.38 రోజులు 1134 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం చేసి, విజయవంతంగా శబరిమల చేరుకొని మంగళవారం 21న అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్నామని అన్నారు. తిరిగి 23న హైదరాబాద్ చేరుకుంటున్నట్టు శ్రీకాంత్ రెడ్డి స్వామి తెలిపారు.

## జల్ పల్లి అభివృద్ధి జరగాలంటే మళ్ళీ సబితమ్మే రావాలి

**ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ కౌన్సిలర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్22):జల్ పల్లి మున్సిపాలిటీలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనేక అభివృద్ధి పనులు చేశారని మరింత అభివృద్ధి జరగా లంటే మళ్ళీ సబితమ్మే రావాలని అన్నారు జల్ పల్లి మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీ నారాయణ.బుధవారం మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. జల్ పల్లిలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనేక అభివృద్ధి పనులు చేశారని మరింత అభివృద్ధి జరగాలంటే మళ్ళీ సబితమ్మకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుండు నర్సింగ్, చెన్నం రాజేష్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) : రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగిప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, శ్రీకాంత్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ కార్ వస్తే మన బతుకులు ఆగమే...

- కీసరలో హోరెత్తిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్
- అతిధులుగా పాల్గొన్న కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లి పెద్ది సుదీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్



**పార్టీ నేతలతో ప్రచారంలో తోటకూర వజ్రేష్ యాదవ్**





డప్పు కొడుతున్న వజ్రేష్ యాదవ్

కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః కర్మకాలి మళ్ళీ తెలంగాణలో బీఆర్ఎస్ కార్ సర్కార్ అధికారంలోకి వస్తే మనందరి బతుకులు ఆగమైపోతాయని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ తేల్చిచెప్పేశారు. కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ కీసరలో హోరెత్తిపోయింది. బుధవారం కీసర ప్రధాన చౌరస్తా నుండి మొదలైన ఈ కార్యక్రమంలో మహిళలు బోనాలతో, మంగళహారతులతో వజ్రేష్ యాదవ్ కి సాదరంగా ఆహ్వానించారు.

గ్రామ గ్రామాన ఇక కాంగ్రెస్ జెండానే..

కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ కీసర మండల కేంద్రం నుండి మొదలై అంకిరెడ్డి పల్లి, వన్నిగూడ, భోగారం, కరింగూడ, రాంపల్లి దాయర, చిర్యాల్, యాద్గార్ పల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో జోరుగా సాగింది. సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ చేసిన ప్రసంగాలకు ఆయా గ్రామాల ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. గ్రామాల్లో మంత్రి మల్లారెడీ చేస్తున్న ఆగడాలు, భూ కబ్జాలు ప్రజలందరూ గమనిస్తున్నారని డిసెంబర్ 3న సరైన తీర్పు ఇస్తారని అన్నారు. కార్నర్ మీటింగ్ ప్రారంభంకు ముందు తోటకూర వజ్రేష్ యాదవ్ కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్, నాయకులు రామిడి విజయ్ రెడ్డి, జూపల్లి రవీందర్, జనగం మహేంద్ర భూపతి, చిక్కుడు రమేష్, మొరుగు ముత్యాలు, చినింగని నర్సింహ, రామారం అరుంధతి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం - మరొకరికి ప్రాణదానం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః రక్తదానం చేసిన వారు మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్: వి. విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్: చెన్నకేశ మల్లేశ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామం అనురాగ్ విశ్వ విద్యాలయం లో 62వ, జాతీయ ఫార్మసీ వీక్-2023 సందర్భంగా ఆరాధ్య బ్లడ్ బ్యాంక్, లయన్స్ క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ను వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ... ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చున్నారు. రక్తదానం ఎంతోమంది ప్రాణాలు కాపాడుతుందని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, ఆపరేషన్ల సమయంలో రక్తం అందించడం గొప్ప వరమన్నారు. ఈ శిబిరంలో 150 మంది వాలంటీర్లు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్: వసుదబక్షి, ఎన్ఎస్ఎస్ ఫార్మసీ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్: జి. బాబా శంకర్రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# తుంకుంటలో కాంగ్రెస్ పార్టీ పెరుగుతున్న బలం

## మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్, కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ కాంగ్రెస్‌లో చేరిక



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః తుంకుంట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి బలం రోజురోజుకు పెరుగుతుంది. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటంతో బిగ్ షాక్ తగులుతుందనే చెప్పుకోవచ్చు. ప్రజలకు, నాయకులకు బిఆర్ఎస్ పార్టీ మీద నమ్మకం పోవడంతో కాంగ్రెస్ లో భారీగా చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ లు పేర్కొంటున్నారు. తుంకుంట మున్సిపాలిటీకి చెందిన మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్, 7వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీలు బిఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజీనామా చేసి రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు మధుసూదన్ రెడ్డి, పూజ భరత్ సింగ్, మున్సిపల్ నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, నేమూరి విష్ణు గౌడ్, ఎద్దు శ్రీనివాస్ యాదవ్, టిఆర్ రవి గౌడ్, రాంచందర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటిలపై ఇంటింటి ప్రచారం



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 22): మండల పరిధిలోని లోతుకుంట తండాలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటిలపై కాంగ్రెస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. కొడంగల్ లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు చేయి గుర్తుపై ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశాంక్‌రెడ్డి, గున్న రాంగోపాల్‌రెడ్డి, మల్లేశంనాయుడు, హాజీబాబా, రాములు, వెంకటయ్య, పెద్ద క్రిష్ణయ్య, నార్యా, అశోక్, శివ, యాదయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారక్రమంలో సర్పంచ్ జయమ్మ, సంతోష్‌కుమార్, నర్సిములుయాదవ్, శేఖర్‌యాదవ్, కాశప్ప, రాములు, రవిగౌడ్, బందునాథ్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



# హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు



**కాంగ్రెస్‌లో చేరిన ఎన్ఆర్ఐ వంశీ క్రిష్ణ తదితరులు**

బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (నవంబరు 22): మండల పరిధిలోని గుబ్బడితం డాకు చెందిన ఎన్ఆర్ఐ తుకారం సోదరుడు వంశీక్రిష్ణ ఆధ్వర్యంలో పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారిని కండువాలతో ఆయన ఆహ్వానించారు. అనంతరం వంశీక్రిష్ణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటి పథకాలను గుబ్బడితండా, చెరువు ముందరి తండా తదితర తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# సైఫా నాజ్ విద్యార్థినికి హై జంప్‌లో గోల్డ్ మెడల్



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః కరీంనగర్‌లో జరిగిన 18వ సీ.ఎస్.ఎ హై జంప్ పోటీలో వికారాబాద్‌లోని సెంట్ జూడ్స్ హై స్కూల్ విద్యార్థిని సైఫా నాజ్ పోటీ పడగా ఆ విద్యార్థిని గోల్డ్ మెడల్ సాదించింది. ఈ మేరకు ఆ విద్యార్థినిని తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. అదేవిధంగా పాఠశాల హెడ్ మాస్టర్ కె. పద్మ, పిటి సార్ రామ్ నాయక్ విద్యార్థిని సైఫా నాజ్‌ను సన్మానించారు.

# వాట్సాప్ గ్రూపుల లొల్లి

- వాట్సాప్ గ్రూప్‌లలో పార్టీల ప్రచారాల లొల్లి
- చూడలేక చదవలేక తిప్పలు
- కోడి కూయకముందే వేల మెసేజ్లు

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః శాసనసభ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఊరూరా ప్రచార రథాలతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రచార గడువు తక్కువగా ఉండడంతో ఓటర్లందరినీ కలిసి ఓట్లు అడగడం అసాధ్యం. అందుకే సామాజిక మాధ్యమా ల ద్వార ఓటర్లకు దగ్గరయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణాలు, గ్రామాల్లో వాట్సాప్ గ్రూపులను తయారు చేసుకొని సోషల్ మీడియా ద్వారా ప్రచార చిత్రాలు, లఘు వీడియోలు తీసి ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లకు చేరువయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేకంగా సోషల్ మీడియా సైన్యం పని చేస్తుండగా ఆయా పార్టీల అభ్యర్థులు వ్యక్తిగతంగా సోషల్ మీడియా బృందాలను రంగంలోకి దించారు. సొంత పార్టీ హామీలు, ప్రత్యర్థుల ఆరోపణలు తిప్పకొట్టేలా నిత్యం చేపడుతున్న ప్రచారపర్వానికి సంబంధించిన చిత్రాలు వీడియోలు రూపొందించేందుకు ప్రత్యేకంగా యూట్యూబ్ చానెళ్ల నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకొని సోషల్ మీడియా ప్రచార వ్యూహకర్తలకు లక్షలు చెల్లిస్తున్నారు.





**చూడలేక, చదవలేక ఓటర్లకు తిప్పలు:**

ఇదంతా బాగానే ఉన్నా ఎన్నికల వేళ సాంకేతిక పరిజ్ఞానం మితిమీరిపోతోంది. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి చేస్తున్న ప్రచారం సగటు ఓటర్లను ఇబ్బంది పెడుతోంది. ఫొటోలు, వీడియోలు, సమావేశ సమాచారాన్ని పదుల సంఖ్యలో ఒకేసారి గ్రూపులో పోస్టు చేస్తుండడం ఓటర్లకు విసుగు తెప్పిస్తోంది. గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో ప్రధానపార్టీల నాయకులు వారికి తెలిసిన నెంబర్లతో గ్రూపులు ఏర్పాటు చేశారు. తమ గ్రూపులో ఎక్కువ మంది ఉన్నారని చెప్పుకోవడానికి వారి వద్ద ఉన్న నెంబర్లన్ని కలుపుతున్నారు. ఏదైనా పార్టీకి చెందిన వాట్సాప్ గ్రూపులో ఓ వ్యక్తిని యాడ్ చేస్తే ఇష్టం ఉన్నా లేకున్నా మొహమాటంతో పోస్టులను చూడలేక, చదవలేక సతమతమవుతున్నారు. చేసేది లేక పొరపాటున ఎగ్జిట్ అయితే పార్టీ మనిషి కాదని భావించే అవకాశం ఉందని గమ్మున ఉంటున్నారు. ఒకే గ్రూపులోనే పార్టీకి అనుకూలంగా, వ్యతిరేకంగా పోస్టులు పెడుతుండడంతో సామాన్య ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. పార్టీల ప్రచారచిత్రాలు, వీడియోలతో సెల్ఫోన్లలో నెట్ డాటా తొందరగా అయిపోతోందని, మళ్లీ డాటా రీచార్జికి డబ్బులు ఖర్చవుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఏదీ ఏమైనా ఈ ఎన్నికల సీజన్లో వాట్సాప్, ఫేస్బుక్, యూట్యూబ్ ఛానల్ ప్రచార లొల్లితో ఓటర్లకు తిప్పలు తప్పడం లేదు.

# ఫార్మాసీటిలో భూములు కోల్పోయిన రైతులను ఆదుకుంటాం

**-బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ -గ్రామాల్లో నీళ్ల కంటే మద్యం ఏరులైపారుతుంది -కాంగ్రెస్ పథకాలను నమ్మెదు**







మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 22): ఫార్మాసీటి పేరు మీద బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులనుండి 19వేల ఎకరాలను బలవంతగా తీసుకోని వారికి తగిన భరోసా కల్పించలేదని , బీజేపీ గెలిచిన తర్వాత ఫార్మారైతులను ఆదుకుంటామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గ్రామ పంచాయితీలకు కేంద్రం ప్రభుత్వం నిధులే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి ఇవ్వలేదని,తండాలను గ్రామ పంచాయితిలుగా మార్చి ఎక్కడ అభివృద్ధి చేయలేదని మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడూరు,మాల గుడూరు,కటికపల్లి,అన్నోజిగూడ,ఎన్‌టిఆర్ తండా,బెగరికంచె,మీర్‌ఖాన్ పేట్,మాల గుడెం,ఆకులమైలారం,గుమ్మడవెల్లి తండా, గుమ్మడవెల్లి,కొలన్‌గుడెం,మాదాపూర్,జబ్బర్‌గూడ, తుర్కగూడ,జాగుల్‌బురు తండా, బేగం పేట్,రాచులూర్,బైరాగిగూడల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... గ్రామాలకు ఇచ్చే నిధులన్నీ కేంద్రం ఇచ్చే 14, 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు తప్పా... తెలంగాణ సర్కార్ నుంచి వచ్చిన నిధుల ఏమీ లేవన్నారు. కేంద్రం ఏమీ నిధులు ఇచ్చిందో లెక్క చెప్పే దమ్ముంది మాకుందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు ఏం పాపం చేసుకున్నరో అర్థం కావడం లేదు.గ్రామ పంచాయితీలకు కేంద్రం ప్రభుత్వం నిధులే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి ఇవ్వలేదని,తండాలను గ్రామ పంచాయితిలుగా మార్చి ఎక్కడ అభివృద్ధి చేయలేదని మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు ఈ నియోజకవర్గంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్స్ స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎంఐ ఎం కార్యకర్తలకు, ఓ వర్గానికి ఇస్తున్నరని ఫార్మా సిటీ కోసం ఇదే నియోజకవర్గంలోని కందుకూర్ మండలంలో 19వేల ఎకరాలు తీసుకున్నరు. ఫ్యాబ్ సిటి పేరుతో రైతుల నుండి పెద్ద ఎత్తున భూములను తీసుకోని ఇన్ని వేల ఎకరాల భూములు తీసుకున్న ప్రభుత్వం స్థానికులకు మాత్రం ఒక్క ఉద్యోగమివ్వలేదు. ఉపాధి కల్పించకుండా రైతుల పేదల పొట్టకొట్టరని అన్నారు. వేల ఎకరాలు భూమిని రైతుల నుంచి లక్షల్లో కొనుక్కుని కోట్ల రూపాయలకు అమ్ముకుంటారా ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం బ్రోకర్ పాత్రను పోషించడం బాధాకరమని అన్నారు .బిఆర్‌ఎస్ నాయకులు అవినీతి, అక్రమాలకు అంతులేదని, ధరణి పేరుతో భూకబ్జాలకు పాల్పడుతున్నరని తెలిపారు. ఇప్పుడు ఎలక్షన్లలో గెలవాలని అన్ని అడ్డదారులు తొక్కుతున్నరు. రోజుకు 70 నుంచి 100 శిలాఫలకాలు వేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నరే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని,బడంగ్ పేట మీర్‌పేట్ కార్పొరేషన్లల్లో అధికంగా ఇంటి పన్నులు వేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నరని అన్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌తో సమానంగా ఇంటి, నల్లా ఛార్జీలున్నయంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోండని తెలిపారు.మహేశ్వరంలో 100 పడకల ఆస్పత్రి కట్టిస్తానని మాట తప్పి 30 పడకల ఆస్పత్రికే పరిమితం చేశారని ,డాక్టర్లు సిబ్బంది లేరని ఎలక్షన్లలో గెలవాలని కుల సంఘాల నాయకులకు ప్రతీ ఏరియాలో భూములిస్తూ ఎరవేస్తుండటం సిగ్గు చేటుని అన్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన ఈ నియోజకవర్గ బిడ్డ సిరిపురం యాదయ్య కుటుంబాన్ని ఇంతవరకు ఆదుకోలేదని ,బడంగ్ పేటలో 60–70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న దళితుల భూములను లాక్కుని కట్టిన గ్రంథాలయానికి మంత్రి భర్త పేరు పెట్టుకోవడం సిగ్గు చేటని , అభివృద్ధి పేరుతో దళితుల, పేదల భూములను లాక్కోవడం దుర్మార్గమని తెలిపారు.వందల వేల ఎకరాలు కబ్జా చేసుకున్న బీఆర్‌ఎస్ లీడర్ల, భూ బకాసూరుల భూములు స్వాధీనం చేసుకునే దమ్ము లేదా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఓ డమ్మీ యని,మేడ్చల్ నుండి వలస వచ్చి పోటీ చేస్తున్నడని,బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలిద్దరూ కాంగ్రెస్ నుండి వచ్చిన వలసపక్షులేనాని అన్నారు.మీకు అండగా ఉంటూ బీఆర్‌ఎస్ అరాచకాలపై, ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతున్నదని అన్నారు.వలస పక్షులను ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని తెలంగాణ సమాజానికి చేతులెత్తి వేడుకుంటున్నామని తెలిపారు.వీటిపై ప్రశ్నిస్తున్న బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నరు. గణేష్ మండపాలు పెడితే పోలీసులతో కేసులు పెడుతున్నరు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి చేస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నరని అన్నారు.నందనవనం కాలనీలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేస్తే పట్టించుకోరని తెలిపారు.తెలంగాణ ప్రజలు ఇంకా మౌనంగా ఉంటే రేపు బొట్టు పెట్టుకని, కంకణం కట్టుకుని కూడా తిరగలేరని ,మీ ఇండ్లమీదకొచ్చి దాడులు చేస్తరని అన్నారు.మీ ఆస్తులను లాక్కొంటరని గల్లీకో ఖాసీం రజ్వీ పుట్టకొస్తడని అన్నారు.. అందుకే బీఆర్‌ఎస్ ను బొందపెట్టాలి. బీజేపీని గెలిపించి రామరాజ్యం తెచ్చుకుందామని తెలిపారుబీజేపీ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇండ్లిస్తా,ఉచిత విద్య, వైద్యం అందిస్తాం. ఆరోగ్య బీమా, ఫసల్ బీమా సదుపాయం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లక్ష్మణ్ ముదిరాజ్,ఎగ్గిడి సత్తయ్య,మండల అధ్యక్షులు అశోక్ గౌడ్,ఎంపీపీ మంద జ్యోతి పాండు,నాయకులు సాధ మల్లారెడ్డి, ఎల్లారెడ్డి, బక్క మల్లేష్,వసంత కృష్ణాగౌడ్,గౌర ప్రభాకర్,రేఖా బాబురావు,వరికుప్పల బాలరాజ్, హరిబాబు,మహేందర్, పున్న బిక్షపతి, రాజేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, జంగారెడ్డి, భూమిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, అచ్చున వెంకన్న ,అచ్చెన పాండు సురేష్ ,కృష్ణకుమార్, బీజేవైఎం అధ్యక్షులు లింగం యాదవ్, దీలిప్‌గౌడ్,వంగూరి శ్రీశైలం యాదవ్, పంతం బాలక్రిష్ణ యాదవ్, సురేష్‌గౌడ్, యాధగిరిగౌడ్, పల్స మహేష్ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి కాలనీ ప్రజలు నీరాజనం పలికారు





బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 22); వివిధ కాలనీ ప్రజలు సబితా ఇంద్రారెడ్డి కి నీరాజనం అర్పించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 01, 22, 23 డివిజన్లకు సంబంధించి శివ నారాయణపురం బస్టాండ్ దగ్గర 20 21 30 32 డివిజన్ల కు సంబంధించి బడంగ్ పేట్ బస్టాండ్ దగ్గర 28 29 డివిజన్లకు సంబంధించి గాంధీనగర్ చౌరస్తాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభలో మహేశ్వరం నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆమెకు నీరాజనం అర్పించారు. కారు గుర్తుపై ఓటు వేసి తాను చేసిన గుర్తించి తనను మళ్ళీ అధికారంలోకి తీసుకొని రావాలని ఆమె అభ్యర్థించారు. కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... మునిసిపల్ కార్యాలయం జిల్లా గ్రంథాలయం ప్రజా భవన్ క్రీడా మైదానం కళాశాలలు ఆస్పత్రులు ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేసినట్లు సబితా రెడ్డి పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు మహేశ్వరం నియోజకవర్గానికి తీసుకొని వచ్చి అభివృద్ధి చేసిన తనకు ఈసారి ఎన్నికల్లో మరింత సేవ చేస్తానని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్లు సూర్ణ గంటి అర్జున్ , పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, లిక్కీ మమత కృష్ణారెడ్డి, మహిళలు కార్యకర్తలు, కాలినివాసులు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగన్న గెలుపు ఖాయం: కౌన్సిలర్ లావణ్య పాండురంగారెడ్డి



తుర్కయంజల్, మేజర్ న్యూస్(నవంబర్ 22): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు ఖాయమని ఆదిభట్ల మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ నల్లబోలు లావణ్య పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలను వివరిస్తూ మల్ రెడ్డి రంగారెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి మల్ రెడ్డి రంగారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

# రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురాలి...- బిఆర్‌ఎస్‌ని చిత్తుగా ఓడిద్దాం...







మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః రాజేంద్రనగర్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేసి బిఆర్‌ఎస్‌ని చిత్తుగా ఓడిద్దాం అని రాజేంద్రనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్‌లో శివాజీనగర్, భరత్‌నగర్, ఆదర్శనగర్‌లో జోరుగా ప్రచారం నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లోని వడ్డెర బస్తీ వాసులు బీఆర్‌ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరారు. ప్రతి కాలనీలోని స్థానికులు ఘనంగా స్వాగ తం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క అత్తాపూర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒట్టి మాటలు చెప్పి 10 సంవత్సరాలు మోసం చేసిన కె సిఆర్‌ని ఓడించే సమయం వచ్చిందని, ప్రతి ఒక్కరు మళ్లి కెసిఆర్ మాయా మాటలు చెప్పి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చే స్తామని అన్నారు. పేదలకు మంచి రోజులు రాబోతున్నాయని, పేదలకు బిఆర్‌ఎస్ చేసిందేమి లేదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు చెయ్యి గుర్తుకు ఓటు వేసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా కస్తూరి నరేందర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, బి ఆర్‌ఎస్‌ని చిత్తుగా ఓడించాలని కొరారు. ప్రచారంలో భాగంగా రోడ్డు పక్కన కుళ్లిన పండ్లు, కూరగాయలను చూసి అవినీతి రాజకీయాలతో కుళ్లి పోయిన రాజేంద్రనగర్‌ని కడిగి పారవేసే సమయం ఆసన్నమైందని అన్నారు. రాబోతుంది పేదలు బాగుపడే రాజ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి స్వాగతం పలికారు.





## కాంగ్రెస్ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు విలువలేదు

- తాండూరులో బయటి వ్యక్తులకు స్థానం లేదు
- ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజారిటీ ఖాయం
- నమ్మి మోసపోవద్దు..
- ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మాజీ స్టేట్ జనరల్ సెక్రెటరీ హేమంత్ కుమార్
- ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి ఇన్ని సంవత్సరాలు ఎనలేని సేవ చేసినప్పటికీ సరి అయిన ప్రాధాన్యం లేకపోవడం చేత బిఆర్ఎస్ లో చేరామన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా అవమానపరచడంలో ముందుంటుందన్నారు. తాండూరులో కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీ లో స్థానం లేదని స్థానం లేదని అలాంటి పార్టీలో ఉండడం ఇష్టం లేక నేడు బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. గౌరవ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. అనునిత్యం తాండూరు అభివృద్ధికి పరితపించే వారి వెంట ఉండాలనే సదుద్దేశంతో నేడు గులాబీ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు.

## పోలింగ్ బూతులను నియోజక వర్గ జనరల్ అబ్జర్వర్ సుధాకర్ గాలేక్సీ ఆకస్మిక తనిఖీ



దోమ,మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః దోమ మండలంలోని పోలింగ్ బూతులను నియోజక వర్గ జనరల్ అబ్జర్వర్ సుధాకర్ గాలేక్సీ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా దోమ మండల పరిధిలో ఒకటి నుండి నలపై ఐదు పోలింగ్ బూత్ లు ఉన్నాయని,ప్రతి పోలింగ్ బూత్లో సౌకర్యాలు ఏ విధంగా ఏర్పాటు చేశారని అడిగగా, మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో సౌకర్య సదుపాయాలు ఏర్పాటు చేశామ ని, మండలంలో మహిళలు 20605, పురుషులు 20172 ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కోనేలా ఏర్పాట్లు చేశామని దోమ మండల తహసీల్దార్ ఎస్. పురుషోత్తం పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌కు ఉద్యమకారుడు వూటుకూరి అశోక్‌గౌడ్ రాజీనామా



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 22): తెలంగాణ ఉద్యమకారుడు, ఉమ్మడి మండల బీఆర్ఎస్ కార్మిక విభాగం మాజీ అధ్యక్షులు వూటుకూరి అశోక్‌గౌడ్ ఆ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ స్వరాష్ట్రం కోసం తన వంతు పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో నాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నప్పటికి ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేఖంగా కేసీఆర్ కుటుంబం పాలన సాగిస్తుందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తులు ఇప్పుడు బీఆర్ఎస్‌లో చేరి అందలమేక్కారని, పేగులు తెగేలా కోట్లాడి ఉద్యమించిన తమ లాంటి వారిని సీఎం విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడం, కేసీఆర్ కుటుంబం అవినీతిని సహించలేకనే రాజీనామా చేసినట్లు అశోక్‌గౌడ్ తెలిపారు.

# కలెక్టరేట్‌కు విచ్చేసిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(నవంబర్ 22)ః సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేపడుతున్న పనులను పర్యవేక్షించేందుకు రాష్ట్ర సాధారణ, పోలీస్ పరిశీలకులు కలెక్టరేట్ కు విచ్చేశారు. అజయ్ వి. నాయక్ ఐఏఎస్, దీపక్ మిశ్రా ఐపీఎస్ లను పూల గుచ్చాలను అందజేసి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఎస్పి ఎన్. కోటిరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రల్లో ఏర్పాట్లపై వారు ఆరా తీశారు. పోలింగ్ , కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘాను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లను అనుమతించరాదని అధికారులను ఆదేశించారు.



ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర పరిశీలకులు సంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిశీలకులను స్వాగతించిన వారిలో జిల్లా రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, విజయ కుమారి, శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి,డిఆర్డిఓ కృష్ణన్, వివిధ విభాగాల నోడల్, జిల్లా అధికారులు వినయ్ కుమార్, అనిల్ కుమార్ , లలిత కుమారి, దీపా రెడ్డి, నవీన్ చంద్ర, రామిరెడ్డి , నిరంజన్ రావు, స్వీప్ నోడల్ అధికారి మల్లేశం తదితర అధికారులు ఉన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

★ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః మేడ్చల్ ప్రొహిబీషన్ ఆండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత తెలిపారు. బుధవారం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో గల గిర్మాపూర్ గ్రామంలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన బండి మల్లేష్ గౌడ్, బండి ప్రేమిల దంపతుల వద్ద అక్రమంగా నిల్వ చేసిన 122 మద్యం బాటిళ్లను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆమె మాట్లడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాఘువ, యూసుఫ్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని భారి మెజార్టీతో గెలిపించాలి

మర్పల్లి మాజీ సర్పంచ్ పాండునాయక్.



మాట్లాడుతున్న పాండునాయక్)

మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్22)మోసం చేసి 10 సంవత్సరాలు గోసపడ్డామని ఇప్పుడు కాగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.ప్రసాద్‌కుమార్‌ను భారి మెజార్టిఇచ్చి గెలిపించాలని మ్పల్లి మాజీ సర్పంచ్ పాండునాయక్ కట్టెపాడ్ తాండ గిరిజనులను కోరారు.గిజనులను నాటి నుండి నేటివరకు ఇండ్లు,భూములు ఉపాది కల్పించిందికేవలం కాంగ్రెస్ పార్టీఅని మేలు చేసిన వారికి సహాయం చెయ్యడం మనవిధిఅని ఆయన అన్నారు.బిఆర్‌యస్ కల్లి బొల్లి మాటలు తప్పా మేలు చేసిందిఏమి లేదనివారి మాటలు నమ్మవద్దని ఆయన అన్నారు.ఈనెల 30న జరిగెఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు శేఖర్‌యాదవ్,గోపాల్, ఫరుశురాం, ధర్మానాయక్‌గోవర్ధన్ రమేశ్‌నాగెష్,తారాసింగ్, సంతోష్, గొల్లనర్సింలు, రాంచందర్‌తదితరులు పాల్గోన్నారు.

## ఈ నెల 27న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ రాక

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 22): అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 27న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కోస్గికి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ప్రియాంక గాంధీ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు బుధవారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.



# వెంకేపల్లిలో బిఆర్‌ఎస్‌కి భారీ షాక్...

- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్ సైరెడ్డి సుధీర్ రెడ్డి
- వార్డు మెంబర్లు, నాయకులు. బిఆర్ఎస్ , బిజెపి నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు



పీర్జాదిగూడ, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః వెంకేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చెందిన గ్రామ ఉప సర్పంచ్ సైరెడ్డి సుధీర్ రెడ్డి,8వ వార్డు మెంబర్ దూదిగామ్ సుశీల అంజయ్య,తొమ్మిదో వార్డు మెంబర్ గంగాధరి మహేశ్వరి సురేష్ ,బిజెపి నుండి బత్తుల శ్రీశైలం గౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దామెర్ల సైదులు ,పాల్వాయి శ్రీనివాస్ ,బాతుక పాపయ్య,వీరితోపాటు సుమారుగా 20 కుటుంబాలను నూతనకల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోణుకునూరు సైదులు గౌడ్,వెంకేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి ఆహ్వానించడం అయినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వెంకెపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారత రా ష్ట్ర సమితి పార్టికి డబ్బులకు అమ్ముడుపోయిన మంత్రి నీ తుక్కు తుక్కు గా ఓడిద్దాం

**-సి ఎల్ పి నాయకులు భట్టి విక్రమార్క -కె ఎల్ ఆర్ నీతికి నిజాయితీకి నిలువెత్తు సైనికుడు -అబ్దుల్ కలాం బాటలో పయనించిన వ్యక్తి (కె ఎల్ ఆర్)**





బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 22); భారత రాష్ట్ర సమితి పార్టీ కి డబ్బులకు అమ్ముడుపోయిన మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నీ ఈ ఎన్నికల్లో తుక్కు తుక్కు గా ఓడిద్దామని కాంగ్రెస్ సివిల్పీ నాయకులు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం తుక్కు గూడ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విక్రమార్క మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీకి మహేశ్వరం నియోజకవర్గం ఒక బలమైన నియోజకవర్గం అని ఇక్కడ కార్యకర్తలు రూపాయ రూపాయి పోగు చేసుకుని గతంలో కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తే వారి రక్తాన్ని శ్రమను వాడుకొని భారత రాష్ట్ర సమితికి అమ్ముడు పోయి ఈ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వేల ఎకరాలను పేదలకు పంచి పెడితే ఇప్పుడు ఉన్న శాసనసభ్యురాలు ప్రభుత్వం పెద్ద సంస్థలతో చేతులు కలిపి పేదల భూములు లాక్కున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వారు లాక్కున్న భూముల అన్నింటిని మళ్లీ పేదలకు చెందేలా చేస్తాము అని చెప్పారు. అవినీతి భూ ఆక్రమణలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని అన్నారు. కే ఎల్ ఆర్ ను గెలిపిస్తే వాటన్నిటికీ చెక్కు పెడతామని అన్నారు. కే ఎల్ ఆర్ నీతికి నిజాయితీకి నిలువుటద్దం అని సేవకుడే నాయకుడు అనే సిద్ధాంతంతో అబ్దుల్ కలాం బాటలో పయనించిన వ్యక్తి అని అటువంటి మంచి వ్యక్తి మీకు శాసన సభ్యుడుగా ఎన్నికయితే ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుందని బట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా నియోజకవర్గానికి మంజూరైన నిధులు ఖర్చయిన మొత్తానికి సంబంధించిన లెక్కలను బయటకు తీస్తామని తెలియజేశారు. మహిళలకు ప్రతినెల?2500 రూపాయలు యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మహేశ్వరం ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. నాకు తెలిసిన రాజకీయం దోచుకోవడం కాదు అభివృద్ధి చేయడం సేవ చేయడం భవిష్యత్తుపై ఆశలు కల్పించడం వాటి కోసం ప్రణాళికలు వేసుకుంటే నేను ఇక్కడ పోటీ చేస్తున్నాననీ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో నన్ను శాసనసభ్యుడిగా గెలిపిస్తే నాకు వచ్చే వేతనం వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇచ్చేస్తాని అన్నారు. యువతకు ఆర్టిఐ రాజకీయాలపై రాజ్యాంగ పరం అయినా చట్టబద్ధమైన అవగాహన కల్పించే గ్రామాలలో సైనికుల్లా తీర్చిదిద్దుతాను అన్నారు. గ్రూప్ సివిల్స్ వంటి కాంపిటేటివ్ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువత కోసం ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లు డిజిటల్ లైబ్రరీ స్టడీ అవర్స్ ఏర్పాటు చేస్తాను అని చెప్పారు. నేను ఓటు కు నోటు ఇవ్వను మద్యం బిర్యానీ లు పంతులు కానీ నాకు ఓటు వేస్తే మీ బిడ్డలకు బంగారు భవిష్యత్తు ఇస్తాను, ఏ వ్యవస్థలో అయినా కొంతమంది అవినీతికి పాల్పడ వద్దు అలాంటి సమయంలో వ్యవస్థ ఏదైనా ప్రభుత్వ ఉద్యోగులు పోలీసు ఉద్యోగులు రెవిన్యూ ఉద్యోగులు ఎవరైనా అవినీతికి కొమ్ము కాసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ పీ సి సి అధ్యక్షులు రుద్రరాజు, బీ సీ సీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, పారిజాత నర్సింహారెడ్డి, జంగారెడ్డి, అమరేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

**-రాజేంద్రనగర్ లో భూకబ్జాలతో బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి.. - పేద ప్రజల జీవితాలతో నాయకులు చెలగాటంపీసీసీ ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 22):రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని పీసీసీ ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పై విరుచుకపడ్డారు ఈ సందర్భంగా సానెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...రాజేంద్రనగర్ గడ్డపై చేతి గుర్తు జెండా ఎగురేద్దామని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరముందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని,రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనంటూ ఉద్ఘాటించారు.సోనియమ్మ కలలు కన్నా రాజ్యాన్ని తీసుకువచ్చేందుకు కార్యకర్తలంతా కలిసి పనిచేయాలని సూచించారు.ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీకే తగ్గిందన్నారు.అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను విస్మరించి అవినీతి పాలనను అందించి రాష్ట్రాన్ని అప్పుల పాలలోనెట్టిందన్నారు.పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వంప్రజా సమస్యలను పట్టించుకోకపోవడంతో పాటు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని తీవ్రంగా మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పూర్వ వైభవాన్ని కాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితులను ముఖ్యమంత్రి చేస్తామని,మూడెకరాల భూమిని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి నట్టేట దళితులను ముంచారని ఆరోపించారు.సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్ లు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు నమ్మేస్థితిలో లేరని తెలిపారు.ప్రజలు ఎంతో ఆశతో సీఎం కేసీఆర్ కు అధికారమిస్తే దోచుకునే ప్రభుత్వంగా రాష్ట్రాన్ని దివాలా దిశలో ముందుకు తీసుకెళ్లారని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో ఐదు లక్షల కోట్లను అప్పుచేసి రాష్ట్రంలో ప్రతి పౌరుడికి ఒక్కొక్క లక్ష అప్పుమిగిల్చే విధంగా రాష్ట్రాన్ని వెనక్కు నెట్టేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇటీవల కాంగ్రెస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఆ రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు, ఆ దిశలోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 పథకాలతో ప్రజలకు న్యాయం జరుగుతుందని ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడానికి ఉర్రూతలుగుతున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మూడు పర్యాయాలు అవకాశం ఇచ్చిన, రెండు పర్యాయాలు బిజెపి అభ్యర్థి శ్రీనివాస రెడ్డికి అవకాశం ఇచ్చినా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.డివిజన్ సమస్యలను పరిష్కరించని ఈ ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేగా గెలిచి ఏం సాధిస్తారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాటేదాన్ పారిశ్రామిక వాడలో కార్మిక చట్టాలను విస్మరిస్తున్న యాజమాన్యాలతో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కుమ్మక్కై కార్మికులకు అందాల్సిన వసతులు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిసెల్పీ లీడర్ బట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్రంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి రావడం తత్యమని ఆయన జోష్యం చెప్పారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయి తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పథకం కూడా పేదలకు అందలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి గృహవసతి,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు పెన్షన్లు,రైతులకు రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బొబ్బిలి కరుణాకర్, మహమ్మద్ ఖాదర్ ,మహేష్ గౌడ్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరుకున్న మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాదరి సురేఖ రమేష్





బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 22); అనివార్య కారణాలవల్ల పార్టీ మార్లు మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 38వ కంటెస్టెడ్ కార్పొరేటర్ జ్యోతి నరసింహ అనుచరులు, 39 వ డివిజన్ కార్పొరేటర్ మాదారి సురేఖ రమేష్ యువ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38,39లకు సంబంధించిన కంటెస్టెంట్ కార్పొరేటర్, ప్రస్తుత కార్పొరేటర్లు తో పాటు ఇక నాయకులు నరసింహ తాండ్ర నరసింహ, మహిళ నాయకురాలు లావణ్య కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సిద్దాల లార్డ్స్ బీరప్ప ఆధ్వర్యంలో తిరిగి టిఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరుకున్నారు. పట్లోళ్ల కార్తిక్ రెడ్డి కౌశిక్ రెడ్డి వేర్వేరు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేటర్ సురేఖ రమేష్ మాట్లాడుతూ... ఎంతో అభివృద్ధి చేసిన సబితమ్మ ను వదిలి వెళ్ళడం బాధ అనిపించి మనసు ఒప్పుకోక తిరిగి సొంత గూటికి చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి కార్పొరేటర్ సిద్దాల లార్డ్స్ బీరప్ప, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్, నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో షాబాద్ మండల ఎట్ల ఎర్రవలి ఎన్నికల ప్రచారం



షాబాద్ మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో బాగంగా మంగలళవారం షాబాద్ మండల ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో టీపీసీసీ కార్యద ర్శి సురేందర్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్,టీపీసీసీ కార్యదర్శి మధూసుదన్‌రెడ్డి, ఎట్లఎర్రవల్లి సర్పంచ్ పి అనిత ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, రవీందర్,గ్రామస్తులు ఉన్నారు.

# సంగెంలో ఓటర్లకు పోల్ చిట్టీలు పంపిణీ



కేశంపేట్ మేజర్ న్యూస్ ( నవంబర్ 22) : ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బి ఎల్ ఓ లు, ప్రతి గ్రామంలో ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం సంగె ం గ్రామంలో సుమల్య, శశికళ, ప్రతి ఓటర్‌కు ఓటర్ చిట్టీలు అందజేశారు. ప్రతి ఇంటికి ఓటు నమోదు స్టిక్కర్ అతికించి నవంబర్ 30న ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతి ఓటరుకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

– హస్తంగుర్తు ఓటువేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి –ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి.





తుర్కయంజల్, మేజర్ న్యూస్ (నవంబర్ 22): రాష్ట్రం లోకాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఇబ్రహీం పట్నం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఇబ్రాహీం పట్నం మండల పరిధిలోని ఖానాపూర్ మేటిల్ల, పోచారం, ఉప్పరిగుడ, శేరిగుడం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. గ్రామాలలోని ప్రజలు రోడ్లో పూలవర్షం కురిపించారు. పెద్దఎత్తున బాణా సంచా కాల్చి తమ అభిమానాన్ని చాటు కున్నారు. డప్పు వాయిద్యాల మధ్య ఆటపా టలతో అక్కడ వచ్చిన వారందరినీ అలరించా రు. ప్రజలు జననీరాజనం పలికారు. ఈసంద ర్భంగా రంగా రెడ్డి మాట్లాడుతూ... కేవలం కాంగ్రెస్ నే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ఈసారి అవకాశం ఇస్తే నియోజక వర్గంలోనెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మీ ఓటుతో గడీల పాలనను పోగొట్ట వచ్చున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధిస్తే మహిళలకు ప్రతినెల రూ.2500, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ కల్పి స్తామ న్నారు. కల్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూనే ఒక తులం బంగారం అదనంగా ఇస్తామని తెలిపారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతోపాటు రూ. 5లక్షలు ఇస్తామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభు త్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా మని తెలియజేశారు. ఈ నెల 30 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోసుపల్లి వీరేష్ కుమార్, ధర్మారెడ్డి,పోచారం గ్రామా శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న , పి శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డి, ఎం వెంకటేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూకబ్జాలకు కేరాఫ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

– బీఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించాలి– కాంగ్రెస్ గ్యారంటీలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోవద్దు

–కాంగ్రెస్ ను నమ్మితే మళ్ళీ చీకట్లోకి –ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆక్రమణలు నిరూపిస్తా –ఎమ్మెల్యే వదిలిన బాణం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 22):బీఆర్ఎస్ పార్టీ భూకబ్జాలకు కేరాఫ్గా మారిందని రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బుధవారం మైలార్ దేవులపల్లి ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి...రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భూఆక్రమణలు చేశారని, తను ఆధారాలతో సహా నిరూపిస్తానని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం కూడా చేయడానికి రాని ప్రకాష్ గౌడ్ ను ఓడించాలని విజ్ఞప్తి చేశారు.ప్రకాష్ గౌడ్ ఓడి పోవడం ఖాయమని, మూడో స్థానానికి పడి పోతున్నాననే భయంతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు.రాజేంద్రనగర్ లో అవినీతి అంతానికి బీజేపీని ఆశీర్వదించి ఆదరించాలని కోరారు.భూకబ్జాదారుడైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఓడించాలని,కబ్జాకోర్ల తోక కట్ చేయాలంటే బీజేపీ ఓటేయాలని కోరారు.తాను డబ్బు సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని,తనకు సరిపోయినంత డబ్బు ఉందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న ప్రకాష్ గౌడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు.ఎమ్మెల్యే అనుచరులు భారీగా భూకబ్జాలు చేశారని,ఆధారాలతో సహా నిరూపిస్తానని సవాల్ విసిరారు.కేసిఆర్,కేటీఆర్ ను నమ్మే పరిస్థితిలో జనం లేరన్నారు.ఎమ్మెల్యే వదిలిన బాణం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వదిలిన బాణం అని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఆయన డమ్మీ అని కాంగ్రెస్ పార్టీ నేతలే చెబుతున్నారని ధ్వజమెత్తారు.కర్ణాటక మోడల్ ఒక పెద్ద మాయ అన్నారు.ఉన్నత విద్యావంతుడినైన తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు.తనకు ముస్లిం మైనార్టీల మద్దతు కూడా ఉందని పేర్కొన్నారు. ప్రకాష్ గౌడ్ మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని ప్రకాష్ గౌడ్ ను ఓడించాలని కోరారు. అవినీతి పాలనను అంతమొందించాలి తెలిపారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని,కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన 5 గ్యారంటీలు అమలు కాలేదన్నారు.తెలంగాణలోనూ ఆరు గ్యారంటీ పథకాలు అంటూ కాంగ్రెస్ ప్రచారం చేస్తోందని అన్నారు. వాటిని నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోవద్దని చెప్పారు. భాజపా అధికారంలోకి వస్తే తప్పకుండా బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. టిఆర్ఎస్,కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి ఆగం కావొద్దని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ మేనిఫెస్టో మొత్తం భారాస మేనిఫెస్టో నకలులాగే ఉందని ఎద్దేవా చేశారు. ప్రజా పాలన రావాలంటే రాష్ట్రంలో బిజెపినే అధికారంలోకి రావాల్సిన అవసరం ఉంది. కెసిఆర్ నిరంకుశ పాలనకు ఇక చరమగీతం పాడేద్దాం. రాష్ట్రంలో రామ రాజ్యం తీసుకువద్దాం. అలా జరగాలంటే మీరు ఈనెల 30వ తేదీన జరగబోయే పోలింగ్?లో కమలం గుర్తుకు ఓటు వేయాలి. బిజెపిని రాజేంద్రనగర్ గడ్డపై గెలిపించాలి" అని తోకల శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### బొంగుళూర్ లో కాంగ్రెస్ దే హవా



తుర్కయంజల్, మేజర్ న్యూస్(నవంబర్ 22): రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ మర్రి అర్చన రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రంగన్న రాకతో గ్రామాలలోని ప్రజలు మంగళహారతు లతో నీరజనాలు పడుతున్నారన్నారు, నియోజకవర్గంలోని ప్రజలందరూ కాంగ్రెస్ ను గుండెకు అత్తుకుంటున్నారని, ప్రచారంలో మహోన్నతమైన ప్రజా ధారణ లభించిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యా రెంటీలను ప్రజల్లోకి సవివరంగా తెలియజేస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నామని తెలిపారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు.మున్సిపాలిటీలోని బొంగుళూర్ గ్రామంలో బీ అర్ ఎస్ కు డిపాజిట్ రాదని ఆమె తెలిపారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి రంగనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## చూదరిగూడలో బీజేపీకి భరీ ఆదిక్యతనందిస్తాం మోహన్‌రావ్





శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) : శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్‌గూడ గ్రామంలో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్దత్తుగా ఉపసర్పంచ్ కలమ్మ ఆద్వర్యంలో గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిజాయితీ గల ప్రభూత్వం కావాలంటే బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డినే గెలిపించాలని చూదర్‌గూడ గ్రామం నుండి బీజేపీ అభ్యర్థికి భారీ మెజార్టీని అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్చలం మోహన్‌రావ్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు భరీగా పాల్గొన్నారు.

## కర్ణటకలో ఇచ్చిన ఐదు హమీలకే దీక్కులేదు

తెలంగాణలో చేస్తామంటే ఎవరు నమ్ముతారు. జిల్లా పరిషత్ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడి



షాబాద్ మేజర్‌న్యూస్: కర్ణటకలో ఇచ్చిన ఐదు హమీలకే దీక్కులేదు ,తెలంగాణలో చేస్తామంటే ఎవరు నమ్ముతారు. ప్రజలు ఎలా నమ్ముతారని అనుకుంటున్నారు. ఇదంతా మీ బ్రమే అని జిల్లా పరిషత్ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి షాబాద్ జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి లు ఘటుగా విమర్శించారు. షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ తాళ్లపల్లి రుద్రారం మద్దుర్ నాగర్‌కుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి వివిద గ్రామాసర్పంచ్‌లు,ఎంపీటీసీలు ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 22) : జిల్లాలో శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ అన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా జిల్లాల వారీగా కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ మాట్లాడుతూ... కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటింగ్ వివరాలతో కూడిన స్లిప్పులను సైతం ఇప్పటికే జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో పంపిణీ పూర్తి చేశామని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని, కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్ల బృందాలు జిల్లాకు చేరుకున్నారని తెలిపారు.

### ఓట్ ఫ్రమ్ హోమ్ ఫెసిలిటీ

80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులు కలుపుకుని మొత్తం 1968 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించామని, వారి ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఓటును స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హోమ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. 21వ తేదీ నాటికి 1792 మంది తమ ఓటు హక్కును ఓట్ ఫ్రమ్ హోమ్ ఓటింగ్ ద్వారా వినియోగించుకున్నారని వివరించారు. పోలీస్ సిబ్బంది 1520 మంది ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటు సేకరణ జరిపేలా గట్టి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

### అధికారులకు రెండు విడతలుగా శిక్షణ

పోలింగ్ విధులపై అధికారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇప్పటికే రెండు విడతలుగా శిక్షణ తరగతులు పూర్తి చేశామని, శిక్షణ కేంద్రాల వద్దే ఫెసిలిటేషన్ సెంటర్లను నెలకొల్పి పోలింగ్ విధుల్లో నియమించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులు సహా ఇతర ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు.



సీ-విజిల్ గురించి విస్తృత ప్రచారం

ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను ఈ.సీ దృష్టికి తెచ్చేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన సీ.విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఆ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. జిల్లాలో సీ.విజిల్ యాప్ ద్వారా 403 ఫిర్యాదులు అందాయని, మొత్తం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ గడువులోపు అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం రిసీవింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నెలకొల్పి పక్కాగా ఏర్పాట్లు చేశామని, జిల్లాకు కేటాయించబడిన జనరల్ అబ్జర్వర్లు ఇప్పటికే ఈ కేంద్రాలను సందర్శించారని కలెక్టర్ తెలిపారు. కాగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఈ.సీ.ఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ హితవు పలికారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, సీ.పీ.ఓ దిలీప్ కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది సైదులు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్

ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో బుధవారం నాడు కలెక్టర్ భారతి హోలీకేరీ తన ఛాంబర్లో జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మట్లాడుతూ... ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ పోటీ చేయు అభ్యర్థులు సహకరించాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా అభ్యర్థులు వ్యవహరించాలని, ఎన్నికల ఉల్లంఘనలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే మాకు తెలియజేయాలని అన్నారు. ఎన్నికల ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయుటకు సహకరించాలన్నారు. ఎలాంటి అనుమతి కావాలన్నా ముందస్తుగా తీసుకోవాలన్నారు. మాక్ పోల్ ఏ విధంగా నిర్వహించబడుతుందో కమిషనింగ్ ద్వారా తెలుపుతుందని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరుపుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రాజకీయ పార్టీ పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి కంటే 90 నిమిషాల ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించడం జరుగుతుందని , మాక్ పోలింగ్ ను ఉదయం 5:30 గంటలకు నిర్వహిస్తారని, ఏజెంట్ల మాక్ పోల్‌కి హాజరు కావాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల నందు 100% వెబ్ కాస్టింగ్ ఉంటుందని, సి.యు,బి.యు సమస్య వస్తే రీప్లేస్ చేయాల్సిఉంటుందని తెలిపారు.

# మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి : కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్ 22)రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని,వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్సీ తో పాటు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పిన వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ రాజ్యమేనని, అధికార బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీల అమల్లో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. బిజెపి నాయకుల దొంగ ఏడుపులను ప్రజలు నమ్మే స్థితిలో లేదని ఆ పార్టీ నాయకులు సంస్కారహీనంగా మాట్లాడడం తగదని వారు హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల సంక్షేమం, అభివృాఎద్ధి సాధ్యమవుతుందని, కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందివ్వడం కాంగ్రెస్తోనే సాధ్యమవు





తుందని చెప్పారు. పేదల సంక్షేమాన్ని కాంక్షించే కాంగ్రెస్ ను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు మానయ్య మల్లయ్య యాదయ్య ఖాదర్ నరసింహ ఖాదర్ ఖాద్రి కృాఎష్ణ నాయక్ సత్యం శ్రీశైలం కొండల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి అలీమ్ శ్రీకాంత్ శ్రీను మల్లేష్ విష్ణు పార్టీలో చేరిన వారు శ్రీధర్ రెడ్డి కొండల్ రెడ్డి ఇంద్రారెడ్డి సాయిరెడ్డి నరేందర్ రెడ్డి రాజిరెడ్డి ఈదన్న వెంకటయ్య వెంకటరెడ్డి రాములు జంగయ్య యాదయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,టిడిపి, బీజేపీ పార్టీలకు భారీ షాక్

## 100 మంది నాయకులు,కార్యకర్తలు సబితాఇంద్రారెడ్డి సమక్షంలో చేరి



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): కందుకూరు మండలంలో కాంగ్రెస్,టీడీపీ, బీజేపీ పార్టీలకు భారీ తగిలింది. బుధవారం కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన ప్రతిపక్షాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిట్ట రాజేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొలను విఙ్ఞేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబి కండవా కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గం అభివృద్ధి సబితాఇంద్రారెడ్డితోనే జరుగుతుందని, మా మద్దతు సబితమ్మకు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు కార్యకర్తలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లిక్కర్ స్వాధీనం – వ్యక్తి అరెస్టు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 22 ఆమనగల్లు మండల కేంద్రం నుండి తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామానికి బైక్ పై అక్రమంగా తరలిస్తున్న లిక్కర్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆమనగల్లుఎక్సైజ్ సీఐ బద్య చౌహన్ చెప్పారు. బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీలలో భాగంగా ఆమనగల్లు షాద్నగర్ ప్రధాన రహదారి పై తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా బైక్ పై వస్తున్న తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామానికి చెందిన యాదయ్య బైకును తనిఖీ చేయగా అందులో అక్రమంగా బెల్ట్ షావులో అమ్మేందుకు తరలిస్తున్న 58 క్వార్టర్లు మద్యం బాటిల్లను, 28 బీర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితుని అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వైన్ షావులను, నాటు సారా తయారు చేసే అనుమానిత ప్రదేశాలను, ఫామ్ హౌస్ లను, కోళ్ల ఫారాలను, రైస్ మిల్లులను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల దృాఎష్ట్యా అక్రమంగా మద్యం నిలువ చేసిన ఓటర్లకు పంపిణీ చేయడానికి మద్యం తరలించినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. తనఖిలలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లవెల్లి లో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు

## ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్



యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 22)మండల పరిధిలో నల్లవెల్లి గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గురిగే హరికిషన్. జి ఐలయ్య. రామసాని. దశరథం. జి జంగయ్య .జి శేఖర్ .జి శ్రీనివాస్ .నాగిళ్ళ .రమేష్. జి ఐలమ్మ . కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఎంపిటిసి తోపాటు. డిసిసి వైస్ ప్రెసిడెంట్ గులాం అక్బర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కానమోని జంగయ్య. వెంకటయ్య .కానమోని అశోక్. ఆధ్వర్యంలో మల్రెడ్డి రంగారెడ్డి నివాసంలో శాలువా కప్పి ఆహ్వానించారు. రంగన్న గెలువు కోసం కృాఎషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండలు కంబాలపల్లి రమేష్ జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.